నమస్తే హైదరాబాద్

మీ గళం.. మా కలం...!

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

రంగారెడ్డి Rangareddy | బుధవారం 18-11-2026 WEDNESDAY 18-11-2026 | సంపుటి: 15 Volume: 15 | సంచిక: 158 Issue : 158 | పేజీలు : 8 Page's: 8 | వెల: 3/- Rs: 3/-

కొన్నింటిని ఓర్చుకో
కొందరిని చూసి నేర్చుకో
ఎంత మనవాళ్లు అనుకున్నా
ఎవరు ఏక్షణం ఎలా
మారిపోతారో
ఎవరికీ తెలియదు..!

భారత్, ఆసియాన్ దేశాలు కలిసి పనిచేయాలి

శాంతి, స్థిరత్వానికి ప్రాధాన్యం ఇవ్వాలి

- భారత్, ఆసియాన్ దేశాలు పరస్పర సహకారంతో ముందుకు సాగాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు.
- పోటీ కంటే సహకారానికే ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు.



న్యూ ఢిల్లీ :ప్రపంచంలో ప్రస్తుతం ఒకదాని తర్వాత మరొకటి సంక్షోభాలు ఎదురవుతున్నాయని, ఇలాంటి పరిస్థితుల్లో దేశాల మధ్య పోటీ కంటే పరస్పర సహకారం ఎంతో అవసరమని భారత ప్రధాని నరేంద్ర మోదీ అభిప్రాయపడ్డారు. శాంతి, స్థిరత్వం, స్పష్టమైన విధానాలతోనే భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. భారత్, ఆసియాన్ దేశాలు ఈ దిశగా కలిసి పనిచేయాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఫిలిప్పీన్స్ రాజధాని మనిలాలో జరిగిన 23వ భారత్-ఆసియాన్ సదస్సులో ఆయన మాట్లాడారు.భారత్, ఆసియాన్ దేశాలు కలిసి ప్రపంచ జనాభాలో దాదాపు నాలుగో వంతు ప్రాతినిధ్యం వహిస్తున్నాయని మోదీ గుర్తుచేశారు. ఇంతటి ప్రజాబలం ఉన్న ప్రాంతానికి ప్రపంచంలో ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఆ ప్రాంతాన్ని

మిగతా 2లో...

ప్రజల ఆశీర్వాదమే నా బలం

అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు..



ములుగు,నమస్తే హైదరాబాద్, ప్రజల కోసం పోరాటం చేసిన నాటి నుంచి నేటి వరకు తన జీవితమంతా ప్రజాసేవకే అంకితమైందని రాష్ట్ర మంత్రి సీతక్క అన్నారు. గోవిందరావుపేట మండల కేంద్రంలో నిర్వహించిన నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు.ఈ సందర్భంగా

మిగతా 2లో...

ప్రపంచస్థాయి

ప్రెసిషన్ ఇంజినీరింగ్ హబ్‌గా హైదరాబాద్

- షాద్‌నగర్ పారిశ్రామిక ప్రగతిలో మరో మైలురాయి: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



రంగారెడ్డి, నవంబర్ 17: ప్రపంచ స్థాయి ప్రెసిషన్ ఇంజినీరింగ్ హబ్‌గా హైదరాబాద్‌ను అభివృద్ధి చేస్తామని తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. ఏరోస్పేస్ గ్లోబల్ సప్లై చైన్‌లో 'మేడ్ ఇన్ తెలంగాణ' బ్రాండ్‌కు గుర్తింపు తెస్తామని తెలిపారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా కొత్తూరు తిగాపూర్‌లో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించిన జేఈహెచ్ ఏరోస్పేస్ సంస్థతోపాటు టూలింగ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం మంత్రి డి. శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. ప్రెసిషన్ ఇంజినీరింగ్‌కు కేంద్రంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతామని చెప్పారు. తెలంగాణలో ఏరోస్పేస్ పరిశ్రమల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు. ఈ సంస్థ ఏర్పాటుతో విమాన విడిభాగాల తయారీ, మరమ్మతులకు అవసరమైన అధునాతన టూల్స్ అందుబాటులోకి వస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు.విమానాలు, విమాన ఇంజిన్ల తయారీ, నిర్వహణకు ప్రత్యేక పరికరాలు తయారవుతాయని మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. ఇప్పటివరకు విదేశాలపై ఆధారపడుతున్న టూలింగ్ అవసరాలకు ఇకపై స్థానికంగానే తయారవుతాయని అన్నారు. ఏరోస్పేస్ రంగంలో జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడులే

మిగతా 2లో...

బాల కార్మికుడిగా జీవన పోరాటం దేవేంద్రకుమార్ గుప్తా

సేవా ప్రస్థానం

- ప్రతి సమస్యనూ ధైర్యంగా ఎదుర్కొని ముందడుగు వేయడంతో పాటు సమాజంలో వెనకబడిన వారి జీవితాల్లో దేవేంద్రకుమార్ గుప్తా వెలుగులు నింపుతున్నారు.



విజయవాడ: తోటి చిన్నారులతో కలసి ఆడుకునే వయసులో ఎదుర్కొన్న కష్టాలు. ఆ బాలుడిని రాటుదేలేలా చేశాయి. ఆ తర్వాత స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసి, అణగారిన వర్గాల అభ్యున్నతికి అన్ని విధాలా అండగా నిలిచేందుకు బాటలు పడ్డాయి. రెండేళ్లు కూడా నిండని చిరుప్రాయంలో ఉన్న తనను, ఇంకా కళ్లు తెరవని మూడు రోజుల పసికందు అయిన చెల్లెల్ని తల్లిదండ్రులు వదిలేసి వెళ్లిపోయారు. దక్షిణ దిల్లీలోని ఓ మురికివాడలో నివసిస్తున్న దేవేంద్రకుమార్ గుప్తాకు అప్పటి నుంచి కష్టాలు మొదలయ్యాయి. ప్రతి సమస్యనూ ధైర్యంగా ఎదుర్కొని ముందడుగు వేయడంతో పాటు సమాజంలో వెనకబడిన వారి జీవితాల్లో వెలుగులు నింపుతు న్నారు.దేవేంద్రకుమార్ బాల్యం సాఫీగా సాగలేదు. బడికి వెళ్లాల్సిన వయసులో బాలకార్మికుడిగా మారాల్సి వచ్చింది. దిల్లీలో బెలూన్లు అమ్ముతూ, వచ్చే అరకొర డబ్బుతో బతుకు పోరాటం చేశారు. చెల్లెలి బాగోగుల్ని భుజాన వేసుకున్నారు. ఓ వైపు కడు పేదరికం, మరోవైపు డ్రగ్స్, మత్తు పదార్థాలకు నిలయమైన మురికివాడలో జీవనం.

మిగతా 2లో...

విలువల కోసం రాజీలేని పోరాటం చేసిన వ్యక్తి రామోజీరావు



విజయవాడ: నమస్తే హైదరాబాద్, దివంగత రామోజీరావును కలిసిన ప్రతి సందర్భంలోనూ తాను ఆశ్చర్యపోయేవాడినని, దేశంలోని సమస్యలకు పరిష్కారం, ఆ పరిష్కారంలో స్పష్టత, స్థిరత్వం ఉండేలా తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసేవారని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. విజయవాడలో నిర్వహించిన రామోజీ ఎక్స్‌లెన్స్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా

మిగతా 2లో...

సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు ఎన్వోసీ కోరిన రేవంత్ రెడ్డి

సానుకూలంగా స్పందించిన ఛత్తీస్‌గఢ్ సీఎం

- గోదావరిపై నిర్మించిన సమ్మక్క సాగర్ బ్యారేజీకి ఎన్వోసీ ఇవ్వాలని ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్ సాయిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు.
- ఎన్వోసీ ప్రక్రియను త్వరగా పూర్తి చేసేందుకు హామీ ఇచ్చారు.



రాయ్‌పూర్ నమస్తే హైదరాబాద్, సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు అనుమతుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాల వేగం పెంచింది. రెండు రోజుల క్రితం ప్రధాని నరేంద్ర మోదీతోనూ చర్చించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిల్లీ నుంచి నేరుగా రాయ్‌పూర్ వెళ్లి ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్‌సాయితో భేటీ అయ్యారు. సమ్మక్క సాగర్ బ్యారేజీ నిర్మాణానికి నిరభ్యంతర పత్రం ఇవ్వాలని ఛత్తీస్‌గఢ్ సీఎంను రేవంత్ రెడ్డి కోరారు. ఎల్‌నినో పరిస్థితుల వల్ల తెలంగాణలో నీటి అవసరాలు పెరిగే అవకాశం ఉందని సీఎం వివరించారు. సమ్మక్క సాగర్ బ్యారేజీలో నీటిని నిల్వ చేసుకునేందుకు అనుమతి ఇవ్వడంతో పాటు ప్రాజెక్టుకు సంబంధించిన మిగిలిన అనుమతులకూ సహకరించాలని కోరారు.ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వ ఎన్వోసీ కీలకంఛత్తీస్‌గఢ్‌లో భూసేకరణ, పరిహారం, పునరావాసానికి అవసరమైన నిధులను నిబంధనల ప్రకారం చెల్లించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ప్రాజెక్టు నిర్మాణం పూర్తయిందని రేవంత్ రెడ్డి తెలిపారు. ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి ఎన్వోసీ ప్రక్రియను త్వరగా పూర్తి చేసేందుకు హామీ ఇచ్చినట్లు తెలంగాణ సీఎంవో తెలిపింది. ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రిని కలిసిన బృందంలో రేవంత్ రెడ్డితో పాటు ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఉన్నతాధికారులు ఉన్నారు. గోదావరి నదిపై నిర్మించిన సమ్మక్క సాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయిలో వినియోగంలోకి రావాలంటే ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం నుంచి ఎన్వోసీ తీసుకోవాల్సి ఉంటుంది.

మిగతా 2లో...

కాంగ్రెస్ మేనిఫెస్టోకు, నయవంచనకు

నేటితో మూడేళ్లు

- మేనిఫెస్టో తమకు భగవద్గీత అని మూడేళ క్రితం టీపీసీసీగా రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని మాజీ మంత్రి హరీశ్ రావు ఎక్స్ వేదికగా విమర్శలు గుప్పించారు.
- 6 గ్యారెంటీలకు చట్టబద్ధత ఏది?
- హామీలు నెరవేరిస్తే రేవంత్‌కు శాలువా కప్పి స్వాగతిస్తా



హైదరాబాద్, నవంబర్ 17: నమస్తే హైదరాబాద్, కాంగ్రెస్ మేనిఫెస్టోకు, ఆ పార్టీ నయవంచనకు నేటితో మూడేళ్లు అని మాజీ మంత్రి హరీశ్‌రావు

మిగతా 2లో...

ఇంటర్ బోర్డు రద్దు చేస్తామంటే ఊరుకోం.. రేవంత్ లెక్కలు తప్పంటూ కవిత విమర్శలు



హైదరాబాద్, నమస్తే హైదరాబాద్, రాష్ట్రంలో ఇంటర్ బోర్డు రద్దు ప్రతిపాదనపై తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత స్పందించారు. ఒంటెత్తు పోకడలతో ఇంటర్ బోర్డును రద్దు చేస్తామంటే ఒప్పుకోమని ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. (మంగళవారం) మీడియాతో మాట్లాడుతూ.. ఈ విషయంపై మేధావులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లితండ్రులు, విద్యావేత్తలతో చర్చలు జరపాలని తెలిపారు. డ్రాప్ అవుట్స్ పేరుతో ఇంటర్ బోర్డును రద్దు చేస్తామంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెబుతున్న లెక్కలు తప్పని చెప్పుకొచ్చారు. అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్‌ను ఎడ్యుకేషనల్ రిఫార్మ్స్‌గా భావించొద్దని హితవుపలికారు. ఇంటర్ బోర్డును రద్దు చేయాలన్న నిర్ణయాన్ని తాము పూర్తిగా వ్యతిరేకించటం లేదని.. కానీ ఈ మార్పు జరగాలంటే 3 నుంచి 10 ఏళ్ల సమయం ప్రాసెస్ జరగాలని తెలిపారు.రాష్ట్రంలో ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న

మిగతా 2లో...

ఏళ్లనాటి సమస్యకు చెక్

పోలీస్ పదోన్నతులకు లైన్ క్లియర్





హైదరాబాద్, నమస్తే హైదరాబాద్, ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న పోలీసు అధికారుల పదోన్నతుల ప్రక్రియకు ఎట్టకేలకు పరిష్కార మార్గం సుగమమవుతోంది. సీనియారిటీ వివాదాలు, రిజర్వేషన్ ఆఫ్ రోస్టర్ , ఖాళీలు, అర్హతలకు సంబంధించిన అభ్యంతరాల కారణంగా నిలిచిపోయిన ప్రమోషన్ల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లేందుకు డీజీపీ సి.వి. ఆనంద్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. కోర్టు వివాదాలకు తావులేకుండా అధికారుల మధ్య ఏకాభిప్రాయం సాధించడంలో కీలక ముందడుగు వేశారు.ఈ క్రమంలో మంగళవారం డీజీపీ కార్యాలయంలో 1991, 1995, 1996 బ్యాచ్‌లకు చెందిన సివిల్ ఎస్ఐలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వరంగల్, హైదరాబాద్ రేంజ్‌లతో పాటు హైదరాబాద్ నగరానికి చెందిన అధికారులు

మిగతా 2లో...

సోనియా గాంధీ ఆత్మకథలో

తెలంగాణ ప్రస్తావన ఏది?



హైదరాబాద్, నవంబర్ 17: నమస్తే హైదరాబాద్, సోనియా గాంధీ ఆత్మకథ 'బిలాంగింగ్' పుస్తకంపై బీఆర్ఎస్ అధినేత కేటీఆర్ స్పందించారు. తెలంగాణ ఇచ్చింది సోనియమ్మేనని కాంగ్రెస్ నేతలు చెప్పుకుంటుంటారని.. మరి ఆమె ఆత్మకథలో తెలంగాణ ప్రస్తావన ఎందుకు లేదని ప్రశ్నించారు. తెలంగాణపై కాంగ్రెస్‌కు ఎన్నడూ నిజమైన ప్రేమ లేదని.. రాజకీయ ప్రయోజనాల కోసం మాత్రమే తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందని కేటీఆర్ ఆరోపించారు.'సోనియా గాంధీ ఆత్మలో తెలంగాణ లేదు.. గుండెల్లో తెలంగాణ లేదు. తెలంగాణ రాష్ట్రం సోనియా గాంధీ దయాభిక్ష కాదు.. తెలంగాణ ప్రజల పోరాట ఫలితం. కేసీఆర్ నాయకత్వంలో సాగిన ప్రజా ఉద్యమమే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి అసలు కారణం. తెలంగాణ ప్రజలు సృష్టించిన రాజకీయ అనివార్య పరిస్థితులకు తలొగ్గే కాంగ్రెస్

మిగతా 2లో...

నమస్తే హైదరాబాద్
మీ గళం.. మా కలం...!
NAMASTHE HYDERABAD
తెలుగు దిన పత్రిక
RNI No: APTEL/2012/45237

సంపాదకీయం

డిజిటల్ మృగాళ్లపై ఉక్కుపాదం మోపాలి!

● మహిళల ఆత్మగౌరవంపై సామాజిక మాధ్యమాల్లో దాడులు.. ఏఐతో అసభ్య చిత్రాల సృష్టి ● కఠిన చట్టాలు, వేగవంతమైన చర్యలతోనే సైబర్ వేధింపులకు అడ్డుకట్ట



సాంకేతిక పరిజ్ఞానం రోజురోజుకూ కొత్త పుంతలు తొక్కుతోంది. ప్రపంచం అరచేతిలోకి వచ్చేసింది. సమాచార మార్పిడి నుంచి విద్య, వైద్యం, వ్యాపారం వరకు ప్రతి రంగంలో అంతర్జాలం కీలక పాత్ర పోషిస్తోంది. కృత్రిమ మేధ (ఏఐ) రాకతో సాంకేతిక రంగంలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకుంటున్నాయి. అయితే ఈ సాంకేతిక అభివృద్ధి కొందరు దుర్మార్గులకు మహిళలను వేధించే ఆయుధంగా మారడం ఆందోళన కలిగిస్తోంది. సామాజిక మాధ్యమాల్లో మహిళలపై అసభ్య వ్యాఖ్యలు చేయడం, వారి చిత్రాలను మార్ఫింగ్ చేయడం, ఏఐ సాయంతో నకిలీ అశ్లీల దృశ్యాలు సృష్టించి ప్రచారం చేయడం వంటి వికృత చర్యలు పెరుగుతున్నాయి. మహిళల వ్యక్తిగత స్వేచ్ఛను, ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్న ఈ డిజిటల్ మృగాళ్ల ఆగడాలకు అడ్డుకట్ట వేయాల్సిన సమయం ఆసన్నమైంది. **అభిప్రాయ భేదాలకు బూతులే సమాధానమా?** ఇటీవల తెలంగాణ జానపద గాయని మధుప్రియ, యాంకర్ శివజ్యోతిపై రాజ్ బోడా అనే యూట్యూబర్ చేసిన అసభ్య వ్యాఖ్యలు తీవ్ర చర్చకు దారితీశాయి. మహిళా కళాకారిణులను కించపరిచేలా చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ జానపద కళాకారుల వర్గాలు తీవ్రంగా స్పందించాయి. నవంబర్ 12న సిరిసిల్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు వార్తలు వచ్చాయి. ఒక కళాకారిణి పాడిన పాట నచ్చకపోతే విమర్శించవచ్చు. ఆమె రాజకీయ అభిప్రాయాలతో విభేదించవచ్చు. కానీ వ్యక్తిగత జీవితాన్ని, కుటుంబ సభ్యులను ప్రస్తావిస్తూ అసభ్యంగా దూషించడం ఎంతవరకు సమంజసం? ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ భావప్రకటనా స్వేచ్ఛ ఉంటుంది. అదే సమయంలో ఇతరుల గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత కూడా ఉంటుంది. విమర్శకు విమర్శతో సమాధానం చెప్పాలి. వాదనకు వాదనతో ఎదుర్కోవాలి. అంతేకానీ మహిళల వ్యక్తిత్వాన్ని కించపరుస్తూ బూతు పదజాలంతో దాడి చేయడం ఏ విధంగానూ సమర్థనీయం కాదు. సామాజిక మాధ్యమాల్లో కొందరు వ్యక్తులు తమకు నచ్చని అభిప్రాయాలను వ్యక్తం చేసిన మహిళలను లక్ష్యంగా చేసుకుంటున్నారు. వారి ఫొటోలు, కుటుంబ వివరాలు సేకరించి అవమానించే ప్రయత్నం చేస్తున్నారు. ఇలాంటి ధోరణి వ్యక్తిగత స్వేచ్ఛకు గొడ్డలిపెట్టుగా మారుతోంది. **ఏఐతో అశ్లీల చిత్రాలు.. ప్రమాదకర పరిణామం** కృత్రిమ మేధ సాంకేతికత అందుబాటులోకి రావడంతో డిజిటల్ వేధింపులు మరింత ప్రమాదకరంగా మారాయి. ఇతరుల ముఖాలను ఉపయోగించి వారు చేయని పనులను చేసినట్లుగా చూపించే నకిలీ వీడియోలు, చిత్రాలను సృష్టించడం సులభమైంది. ముఖ్యంగా మహిళల ఫొటోలను ఉపయోగించి అసభ్యకర దృశ్యాలను రూపొందించి సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తున్నారు. దీనివల్ల బాధితులు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారు. వారి కుటుంబాలు, వ్యక్తిగత జీవితాలు కూడా ప్రభావితమవుతున్నాయి. 2023 నవంబర్‌లో నటి రష్మిక మందన్న ముఖాన్ని మరో మహిళ వీడియోకు జోడించి రూపొందించిన డీప్‌ఫేక్ వీడియో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ ఘటనపై ఢిల్లీ పోలీసులు దర్యాప్తు చేసి నిందితుడిని అరెస్టు చేశారు. ఇటీవల నటి జాన్వీ కపూర్‌ను అసభ్యంగా చూపించేలా ఏఐతో రూపొందించిన వీడియో ప్రచారంలోకి రావడం మరోసారి తీవ్ర ఆందోళన కలిగించింది. దీనిపై పలువురు సినీ ప్రముఖులు స్పందించారు. అనుష్క శెట్టి, కీర్తి సురేష్, శ్రియ శరణ్ తదితర నటీమణుల చిత్రాలను కూడా మార్ఫింగ్ చేసి అసభ్యంగా ఉపయోగిస్తున్న ఘటనలు వెలుగులోకి వచ్చాయి. ఒక మహిళ సినిమా రంగంలో పనిచేస్తున్నా, బహిరంగంగా కనిపిస్తున్నా, సామాజిక మాధ్యమాల్లో చురుగ్గా ఉన్నా ఆమె వ్యక్తిగత జీవితంపై ఇతరులకు ఎలాంటి అధికారం లభించదు. ఒకరి రూపాన్ని, గొంతును, చిత్రాన్ని వారి అనుమతి లేకుండా ఉపయోగించి అశ్లీల కంటెంట్ సృష్టించడం సృజనాత్మకత కాదు. అది వ్యక్తిగత గోప్యత, ఆత్మగౌరవంపై దాడి. ఏఐ సాంకేతికతను అభివృద్ధికి ఉపయోగించాల్సింది పోయి ఇతరులను అవమానించేందుకు వినియోగించడం సమాజానికి ప్రమాదకరం. **పార్లమెంటరీ నివేదికలో ఆందోళనకర అంశాలు** దేశంలో మహిళలు, పిల్లలపై జరుగుతున్న సైబర్ నేరాల తీవ్రతను పార్లమెంటరీ మహిళా సాధికారత కమిటీ నివేదిక స్పష్టం చేసింది. 2026 మార్చి 23న సమర్పించిన నివేదిక ప్రకారం, జాతీయ నేర గణాంకాల సంస్థ వివరాల మేరకు 2017 నుంచి 2022 మధ్య మహిళలపై సైబర్ నేరాలు సుమారు 239 శాతం పెరిగాయి. 2019 నుంచి 2025 ఏప్రిల్ వరకు మహిళలు, పిల్లలకు సంబంధించిన 2.48 లక్షలకు పైగా ఫిర్యాదులు జాతీయ సైబర్ నేరాల ఫిర్యాదుల పోర్టల్‌కు అందాయి. ఈ గణాంకాలు దేశంలో డిజిటల్ వేధింపులు ఏ స్థాయిలో పెరుగుతున్నాయో తెలియజేస్తున్నాయి. పరువు పోతుందనే భయం, కుటుంబ సభ్యుల ఒత్తిడి, సమాజంలో అవమానానికి గురవుతామనే ఆందోళనతో అనేకమంది బాధితులు పోలీసులను ఆశ్రయించడం లేదు. కొందరు తమపై జరిగిన వేధింపులను బయటకు చెప్పుకోలేక మౌనంగా బాధపడుతున్నారు. ఈ పరిస్థితి నేరగాళ్లకు మరింత ధైర్యాన్ని ఇస్తోంది. ఆన్‌లైన్‌లో వెంటాడటం, నకిలీ ఖాతాలతో వేధించడం, వ్యక్తిగత చిత్రాలను బయటపెడతామని బెదిరించి డబ్బులు లేదా ఇతర ప్రయోజనాలు పొందడం వంటి నేరాలు పెరుగుతున్నాయి. మరోవైపు పోలీసు శాఖల్లో సాంకేతిక నిపుణుల కొరత, డిజిటల్ ఫోరెన్సిక్ సదుపాయాల లోపం, దర్యాప్తులో జాప్యం బాధితులకు న్యాయం అందడంలో అడ్డంకులుగా మారుతున్నాయి. **చట్టాలున్నా అమలులోనే అసలు సమస్య** మహిళలపై సైబర్ వేధింపులను అరికట్టేందుకు దేశంలో చట్టాలు ఉన్నాయి. భారతీయ న్యాయ సంహితలోని 75, 77, 78, 79 సెక్షన్లు, సమాచార సాంకేతిక చట్టంలోని 66ఇ, 67, 67ఎ సెక్షన్లు నేర స్వభావాన్ని బట్టి వర్తిస్తాయి. పిల్లలకు సంబంధించిన లైంగిక కంటెంట్ విషయంలో పోక్సో చట్టం, ఐటీ చట్టంలోని 67బి సెక్షన్ కింద చర్యలు తీసుకునే అవకాశం ఉంది. అయితే చట్టాలు ఉండటం మాత్రమే సరిపోదు. వాటిని సమర్థవంతంగా అమలు చేయాలి. బాధితులు ఫిర్యాదు చేసిన వెంటనే పోలీసులు స్పందించాలి. డిజిటల్ ఆధారాలు చెరిపివేయకముందే వాటిని సేకరించాలి. నకిలీ ఖాతాల వెనుక ఉన్న వ్యక్తులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలి. కేసుల దర్యాప్తులో అనవసర జాప్యం లేకుండా చూడాలి. బాధిత మహిళలనే అనుమానిస్తూ ప్రశ్నించడం, వారి వ్యక్తిగత జీవితాన్ని బహిర్గతం చేయడం వంటి చర్యలకు తావివ్వకూడదు. సామాజిక మాధ్యమాల సంస్థల బాధ్యత కూడా తక్కువేమీ కాదు. మహిళలపై అసభ్యకర పోస్టులు, నకిలీ చిత్రాలు, వీడియోలపై ఫిర్యాదులు అందిన వెంటనే స్పందించి వాటిని తొలగించాలి. నేరానికి పాల్పడిన ఖాతాలను గుర్తించి సంబంధిత అధికారులకు సమాచారం అందించాలి. బాధితుల ఫిర్యాదులను పట్టించుకోకుండా కాలయాపన చేసే సంస్థలపై కూడా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలి. **రాజకీయ పార్టీలు ద్వంద్వ వైఖరి వీడాలి** మహిళలపై సామాజిక మాధ్యమాల్లో దాడులు జరిగినప్పుడు రాజకీయ పార్టీలు తమకు అనుకూలమైన సందర్భాల్లో మాత్రమే స్పందించడం సరికాదు. అధికార పక్షానికి చెందిన మహిళలైనా, ప్రతిపక్షాలకు చెందిన మహిళలైనా ఒకే విధమైన గౌరవం, రక్షణ లభించాలి. తమ పార్టీ సామాజిక మాధ్యమ విభాగాల్లో మహిళలను కించపరిచే వ్యాఖ్యలు చేసే వారిపై పార్టీలు క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలి. రాజకీయ విమర్శల పేరుతో వ్యక్తిగత దూషణలను ప్రోత్సహించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం.

(మొదటి పేజీ తరువాయి)

భారత్, ఆసియాన్ దేశాలు కలిసి

శాంతి, స్థిరత్వానికి నిలయంగా మార్చే సామర్థ్యం భారత్, ఆసియాన్ దేశాలకు ఉందని చెప్పారు. ఇందుకు అవసరమైన సంకల్పం కూడా ఉభయ పక్షాలకు ఉందని పేర్కొన్నారు. ఈ ఏడాది ఆసియాన్ సదస్సు థీమ్ 'నావిగేటింగ్ అవర్ ఫ్యూచర్ టుగెదర్' (మన భవిష్యత్తును కలిసి నిర్మించుకోవడం) ఎంతో ప్రాధాన్యం కలిగినదని నరేంద్ర మోదీ అన్నారు. ప్రపంచం వరుస సంక్షోభాలను ఎదుర్కొంటున్న సమయంలో ఆ థీమ్ మరింత అవసరమని చెప్పారు. దేశాల మధ్య పరస్పర నమ్మకం, సహకారం పెరిగితేనే భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను సమర్థంగా ఎదుర్కోగలమని ఆయన అభిప్రాయపడ్డారు. యాక్ట్ ఈస్ట్ పాలసీతో కొత్త ఊపుభారత్, ఆసియాన్ దేశాల సంబంధాలను మరింత బలోపేతం చేయడంలో యాక్ట్ ఈస్ట్ పాలసీ కీలక పాత్ర పోషిస్తోందని ప్రధాని తెలిపారు. గత కొన్నేళ్లుగా ఆ విధానం వల్ల ఇరు పక్షాల మధ్య సంబంధాలకు కొత్త ఊపు వచ్చిందన్నారు. గతంలో ఉమ్మడి సంస్కృతి, సంప్రదాయాలు, వారసత్వానికి మాత్రమే పరిమితమైన భాగస్వామ్యం ఇప్పుడు అనేక కొత్త రంగాలకు విస్తరించిందని వివరించారు. డిజిటల్ టెక్నాలజీ, రక్షణ, అంతరిక్ష రంగాల్లో కూడా భారత్, ఆసియాన్ దేశాలు కలిసి పనిచేస్తున్నాయని చెప్పారు. మారుతున్న ప్రపంచ పరిస్థితులకు అనుగుణంగా కొత్త రంగాల్లో సహకారాన్ని పెంచుకోవడం అవసరమని సూచించారు. ఆ రంగాల్లో పరస్పర భాగస్వామ్యం రెండు వైపులా అభివృద్ధికి ఉపయోగపడుతుందని మోదీ పేర్కొన్నారు. 2014 నుంచి భారత్, ఆసియాన్ దేశాల ప్రజల మధ్య సంబంధాలను పెంచేందుకు 100కు పైగా కార్యక్రమాలు చేపట్టినట్లు వెల్లడించారు. దాదాపు 250 క్విక్ ఇంపాక్ట్ ప్రాజెక్టులను ప్రారంభించినట్లు తెలిపారు. నైపుణ్యాభివృద్ధికి సంబంధించి 10 వేలకు పైగా స్కాలర్‌షిప్‌లు అందించినట్లు వివరించారు. ఈ కార్యక్రమాల ద్వారా యువతకు కొత్త అవకాశాలు కల్పించడంతోపాటు రెండు ప్రాంతాల ప్రజల మధ్య సంబంధాలు మరింత బలపడుతున్నాయని చెప్పారు. తొమ్మిది దేశాలకు నేరుగా విమానాలుభారత్, ఆసియాన్ దేశాల మధ్య రవాణా, పర్యాటక సంబంధాలు కూడా పెరుగుతున్నాయని ప్రధాని తెలిపారు. భారత్ నుంచి ఆసియాన్‌లోని తొమ్మిది దేశాలకు నేరుగా విమాన సర్వీసులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఈ మార్గాల్లో ప్రయాణాలు పెరగడంతోపాటు పర్యాటకుల సంఖ్య కూడా పెరుగుతోందన్నారు. ఇది ఇరు ప్రాంతాల మధ్య సన్నిహిత సంబంధాలకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ ఏడాది తాను ఆసియాన్ దేశంలో పర్యటించడం ఇది మూడోసారి అని ప్రధాని నరేంద్ర మోదీ గుర్తుచేశారు. భారత్‌కు ఆసియాన్ ఎంత ముఖ్యమో ఈ పర్యటనలు తెలియజేస్తున్నాయని చెప్పారు. భారత్ అభివృద్ధి, ఆసియాన్ దేశాల అభివృద్ధి ఒకదానితో మరొకటి ముడిపడి ఉన్నాయని స్పష్టం చేశారు. ఒక ప్రాంతం అభివృద్ధి చెందితే మరో ప్రాంతానికీ దాని ప్రయోజనాలు అందుతాయని వివరించారు. 2045, 2047 లక్ష్యాలపై ఆశాభావంఆసియాన్ కమ్యూనిటీ విజన్ 2045, వికసిత్ భారత్ 2047 లక్ష్యాలు పరస్పర సహకారంతో ముందుకు సాగేందుకు మంచి అవకాశాలను కల్పిస్తాయని మోదీ అన్నారు. 2045 నాటికి ఆసియాన్ దేశాలు సాధించాలనుకుంటున్న అభివృద్ధి లక్ష్యాలు, 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారాలన్న లక్ష్యం ఒకదానికొకటి తోడ్పడగలవని చెప్పారు. ఈ లక్ష్యాలను సాధించేందుకు ఉమ్మడి ప్రయత్నాలు అవసరమని అభిప్రాయపడ్డారు. గత 12 ఏళ్లలో భారత్, ఆసియాన్ మధ్య భాగస్వామ్యానికి కొత్త దిశను చూపించామని తెలిపారు. ఇకపై కూడా కలిసి పనిచేస్తూ ఈ ప్రాంత భవిష్యత్తుకు కొత్త ప్రణాళికలు రూపొందించుకోవాలని ప్రధాని సూచించారు. ఆసియాన్ ఐక్యతకు, ప్రాంతీయ వ్యవహారాల్లో ఆ సంస్థకు ఉన్న ప్రధాన స్థానానికి భారత్ ఎప్పటికీ మద్దతుగా ఉంటుందని స్పష్టం చేశారు. భారత్, ఆసియాన్ మధ్య సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లడంలో ఈ సదస్సు ఉపయోగపడుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. సురక్షితమైన, అందరినీ కలుపుకుపోయే, అభివృద్ధి చెందిన ఇండో- పసిఫిక్ ప్రాంత నిర్మాణానికి ఈ భాగస్వామ్యం దోహదపడుతుందని అన్నారు. మరోవైపు, ఈ ఏడాది సదస్సుకు ఆతిథ్యం ఇచ్చిన ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు ఫెర్డినాండ్ మార్కోస్ జూనియర్‌ను నరేంద్ర మోదీ అభినందించారు. ఆసియాన్ అధ్యక్ష బాధ్యతలను విజయవంతంగా నిర్వహించడంతోపాటు భారత్‌తో సమన్వయ బాధ్యతల్లో ఫిలిప్పీన్స్ అందించిన సహకారాన్ని ఆయన ప్రశంసించారు. ఆసియాన్ నేతలతో ఈ తరహాలో తాను పాల్గొంటున్న సమావేశం ఇది పదమూడోదని తెలిపారు. భారత్‌కు ఈ ప్రాంతంతో ఉన్న సంబంధాలకు ఇది నిదర్శనమని పేర్కొన్నారు.

ప్రజల ఆశీర్వాదమే నా బలం

మంత్రి మాట్లాడుతూ.. ఒకప్పుడు ప్రజాయుద్ధంలో తుపాకీ చేతబట్టి ప్రజల హక్కుల కోసం, వారి సంక్షేమం కోసం పోరాటం చేశానని, నేడు ప్రజల ఆశీర్వాదంతో అసెంబ్లీకి వెళ్లి మంత్రిగా ప్రజలకు సేవ చేసే అవకాశం లభించిందని పేర్కొన్నారు. తన జీవితంలో వచ్చిన ఈ మార్పు, రాజకీయంగా తాను ఎదిగిన స్థానం అంతా ప్రజలు అందించిన ఆదరణ, ఆశీర్వాదం వల్లే సాధ్యమైందని భావోద్వేగంతో తెలిపారు. నాడు పోరాట మార్గంలో ఉన్నా.. నేడు ప్రజాప్రతినిధిగా బాధ్యతలు నిర్వహిస్తున్నా తన లక్ష్యం మాత్రం ఒక్కటేనని, ప్రజల పక్షాన నిలబడటం, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయడమే తన ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని మంత్రి సీతక్క పేర్కొన్నారు. సమాజంలోని అర్హులైన పేద ప్రజలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ప్రభుత్వ పథకాల ద్వారా అండగా నిలవడమే లక్ష్యమని తెలిపారు. అర్హత ఉన్నప్పటికీ ఏ ఒక్క పేద కుటుంబం కూడా సంక్షేమ ఫలాలకు దూరం కాకూడదని, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. నూతన పింఛన్ల పంపిణీ ద్వారా అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు వారి జీవనానికి ప్రభుత్వం అండగా నిలుస్తోందని అన్నారు. ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, ప్రతి ఒక్కరి సమస్యను తన సమస్యగా భావించి పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ప్రజల ఆశీస్సులు, సహకారంతో ములుగు ప్రాంత అభివృద్ధి, పేదల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తానని ఆమె పేర్కొన్నారు.

బాల కార్మికుడిగా జీవన పోరాటం

ఆ నరకకూపం నుంచి బయటపడేందుకు దిల్లీ పోలీసు అనుబంధ విభాగమైన కమ్యూనిటీ పోలీసింగ్‌లో వాలంటీర్‌గా చేరారు. ఆ నిర్ణయమే దేవేంద్రకుమార్ జీవితాన్ని మలుపు తిప్పింది. తన చెల్లెల్ని బాల్య వివాహం నుంచి కాపాడేందుకు పెద్ద పోరాటమే చేశారు. అనేక సామాజిక ఒత్తిళ్లను ఎదుర్కొన్నారు. ఈ ధైర్యం, పోరాటపటిమ నుంచి పుట్టిందే "లాడ్లీ ఫౌండేషన్". 2012లో చిన్న ఆశయంగా ప్రారంభమైన ఈ స్వచ్ఛంద సంస్థ. పలు విధాలుగా విస్తరించి సామాజిక ఉద్యమంగా మారింది. "సమాజం ఒక కాన్వాస్ దానిపై అద్భుతమైన చిత్రాన్ని గీయాల్సింది మనమే" అన్నది దేవేంద్రకుమార్ గుప్తా నినాదం. ఫౌండేషన్ ద్వారా 35 లక్షల మంది జీవితాల్లో వెలుగులు నిండాయి. "ఈ-పాఠశాల", "ప్రాజెక్టు నక్షమ్" ద్వారా 2.57 లక్షల మంది అనాథలు, పేద విద్యార్థులకు డిజిటల్ విద్య అందింది. సహేలి, కన్యపూజ వంటి కార్యక్రమాల ద్వారా 12.80 లక్షల మందికి రక్తహీనత నివారణ, రుతుక్రమ పరిశుభ్రత, ఆరోగ్య రక్షణ, వ్యాధి నిరోధక టీకాలపై బాలికలు, మహిళలకు అవగాహన కల్పించారు. వాష్ (వాటర్, శానిటేషన్ అండ్ హైజీన్) కార్యక్రమం కింద 6 లక్షల మందికి పారిశుద్ధ్య సదుపాయాలు అందించారు. 45 వేల మంది యువకులను డ్రగ్స్, నేరాల బారిన పడకుండా జోష్ ప్రాజెక్టు ద్వారా రక్షించారు.

కాంగ్రెస్ మేనిఫెస్టోకు, నయవంచనకు

ఎక్స్ వేదికగా విమర్శలు గుప్పించారు. గొప్పగా చెప్పుకున్న అభయహస్తం హామీలను అమలు చేయని కాంగ్రెస్ పార్టీ మొండి హస్తంగా మారిందని ఆరోపించారు. మేనిఫెస్టో తమకు భగవద్గీత అని, దానిని తప్పకుండా అమలు చేస్తామని మూడేళ్ల క్రితం ఇదే రోజున ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సమక్షంలో టీపీసీసీగా ఉన్న రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని గుర్తు చేశారు. మూడేళ్లు గడిచినా ఆ హామీలకు దిక్కులేదన్న ఆయన, వాటి అమలు ఊసే లేదని ఆక్షేపించారు. ఓట్లు వేసిన ప్రజలనే కాదు, ఓట్లు వేసి దేవుళ్లను, పవిత్ర గ్రంథాలను సైతం సీఎం రేవంత్ రెడ్డి మోసం చేశారని మండిపడ్డారు. గాంధీ భవన్ సాక్షిగా తెలంగాణ ప్రజలకు ఇచ్చిన మాటను ఎందుకు నిలబెట్టుకోలేదని ఘాటుగా ప్రశ్నించారు. మల్లికార్జున ఖర్గే, సీఎం రేవంత్ రెడ్డి, మేనిఫెస్టో కమిటీ ఛైర్మన్, మంత్రి శ్రీధర్ బాబు, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజల ఆశలను ఓట్లుగా మార్చుకొని, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ ఆశలను ఆవిరి చేశారని విమర్శించారు. కాంగ్రెస్ మాయ మాటలు, నయ వంచనను తెలంగాణ ప్రజలు ఇప్పటికే గుర్తించారని, ఇక మిగిలింది తగిన గుణపాఠం చెప్పడమేనని వ్యాఖ్యానించారు. ఇప్పటి వరకు తెలంగాణ ప్రభుత్వం 38 కేబినెట్ సమావేశాలు నిర్వహించినా, 6 గ్యారెంటీలకు చట్టబద్ధత ఎందుకు కల్పించలేదని హరీశ్ రావు నిలదీశారు. మేనిఫెస్టో పేరుతో మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చి, హామీల అమలును గాలికొదిలేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

సోనియా గాంధీ ఆత్మకథలో

రాష్ట్రాన్ని ఏర్పాటు చేసింది. తెలంగాణ ఉద్యమ ఉప్పెనలో కొట్టుకుపోతామన్న భయంతోనే కాంగ్రెస్ తెలంగాణ ఇచ్చింది. తెలంగాణపై కాంగ్రెస్‌కు ఎన్నడూ నిజమైన ప్రేమ లేదు. సోనియా గాంధీ ఆత్మకథలో తెలంగాణ ప్రస్తావన లేకపోవడం.. కాంగ్రెస్ ప్రచారంలోని డొల్లతనాన్ని బయటపెట్టింది. తెలంగాణ చరిత్రను కాంగ్రెస్ తన ఖాతాలో వేసుకోవాలని చూడటం సిగ్గుచేటు' అంటూ కేటీఆర్ కాంగ్రెస్‌పై ధ్వజమెత్తారు. పీవీ నరసింహారావు కూతురు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ వాణీదేవి.. సోనియాగాంధీ ఆత్మకథపై విమర్శలు గుప్పించారు. 'పీవీపై అంత ప్రేమ ఉంటే ఆయన అంత్యక్రియలను ఢిల్లీలో ఎందుకు నిర్వహించలేదు. తెలంగాణ నాయకత్వం, ప్రజల పట్ల సోనియా గాంధీకి, కాంగ్రెస్ పార్టీకి ఎన్నడూ నిజమైన అభిమానం లేదు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను కాంగ్రెస్ ఎప్పుడూ రాజకీయ అవసరాల కోణంలోనే చూసింది. తెలంగాణ సాధనలో ప్రజల త్యాగాలను, కేసీఆర్ నాయకత్వాన్ని విస్మరించే ప్రయత్నం చేస్తూ అబద్దాలను ప్రచారం చేస్తోంది. కోట్లాది తెలంగాణ ప్రజల ఆకాంక్షలు, పోరాటాలు, కేసీఆర్ నాయకత్వంలోని ఉద్యమ ఫలితమే స్వరాష్ట్రం. తెలంగాణ రాష్ట్రం ఎవరి దయాభిక్ష కాదు.. ప్రజల పోరాటంతో సాధించుకున్న హక్కు. తెలంగాణ ఉద్యమ చరిత్రను కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ చెరిపివేయలేదు' అంటూ ఆమె కాంగ్రెస్‌పై మండిపడ్డారు.

ఇంటర్ బోర్డు రద్దు చేస్తామంటే ఊరుకోం..

విద్యావిధానంలో మార్పు చేస్తున్నప్పుడు కచ్చితంగా స్టేక్ హోల్డర్స్‌తో మాట్లాడాలని కవిత అన్నారు. కానీ ఈ ప్రభుత్వం అడిగితే ఎదురుదాడి చేసే పరిస్థితిలో ఉందంటూ వ్యాఖ్యానించారు. పది తరగతి తర్వాత ఇంటర్‌కు వెళ్తున్న వారిలో 10లో ఆరుగురు మాత్రమే ఉంటున్నారని చెబుతున్నారని.. కానీ అది గవర్నమెంట్ స్కూల్లో చదివిన విద్యార్థుల లెక్కలు అయి ఉండొచ్చని అభిప్రాయపడ్డారు. పూర్తిగా ఓవరాల్‌గా చూస్తే మాత్రం డ్రాప్ అవుట్స్ లెక్క 16 శాతంగానే ఉందని చెప్పుకొచ్చారు. గవర్నమెంట్‌లో పదో తరగతి చదివిన విద్యార్థులు కూడా ఆ తర్వాత ప్రైవేట్‌లోనో, ఇతర కోర్సుల్లోనో చేరుతున్నారని కవిత అన్నారు. నిజానికి అలా జరిగితే కూడా గవర్నమెంట్ స్కూళ్లలో చదివే విద్యార్థుల డ్రాప్ అవుట్లు ఎక్కువగా ఉంటే అది ప్రభుత్వం తప్పే అని తెలిపారు. డ్రాప్ అవుట్లకు సంబంధించి చాలా కారణాలున్నాయని.. నీతి ఆయోగ్ కూడా చాలా కారణాలు చెప్పిందన్నారు. ముఖ్యంగా డబ్బులు లేకపోవటమే మొదటి కారణమని భావిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా గ్రామాల్లో బస్సు సౌకర్యం లేని పరిస్థితి కూడా కారణమే అని చెప్పుకొచ్చారు. డ్రాప్ అవుట్లలో ఎక్కువగా ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులే ఉంటున్నారని.. ఈ పరిస్థితిని నివారించేందుకు గుజరాత్‌లో నమో లక్ష్మి అనే పథకాన్ని అమలు చేస్తున్నారని తెలంగాణ రక్షణ చీఫ్ అన్నారు. డైరెక్ట్‌గా డ్రాప్ అవుట్ అవుతున్న విద్యార్థుల ఖాతాల్లోకే ఏటా రూ.928 కోట్లు జమ చేస్తున్నారని తెలిపారు. దీని కారణంగా అక్కడ డ్రాప్ అవుట్లలో 16 శాతం తగ్గిందన్నారు. తెలంగాణలో కూడా అలాంటి పథకాన్ని అమలు చేస్తే డ్రాప్ అవుట్ల సంఖ్య తగ్గుతుందని అభిప్రాయపడ్డారు. పది తరగతి నుంచి ఇంటర్‌కు వెళ్లే విద్యార్థుల్లో డ్రాప్ అవుట్లు ఎక్కువగా విద్యార్థినిలే ఉంటున్నారని ముఖ్యమంత్రి చెబుతున్నారని.. కానీ ఆయన లెక్కలు తప్పన్నారు.

ఏళ్లనాటి సమస్యకు చెక్

ఈ సమావేశంలో పాల్గొన్నారు. పదోన్నతులకు సంబంధించిన సీనియారిటీ, రోస్టర్ పాయింట్లు, ఖాళీలు, అర్హతలు తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.

తొలి విడతలో 54 మంది డీఎస్పీలకు పదోన్నతులు

డీఎస్పీ స్థాయి అధికారులకు అడిషనల్ ఎస్పీలుగా పదోన్నతులు కల్పించేందుకు తొలి విడతలో 54 పోస్టులు అందుబాటులో ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. రెండో విడతలో 2027 ఆగస్టు నాటికి మరో 34 పోస్టులు అందుబాటులోకి రానున్నాయి. ఇందుకు సంబంధించి 1991, 1995, 1996 బ్యాచ్‌ల అధికారుల ప్రమోషన్ ప్యానళ్లను సిద్ధం చేశారు. గతంలో ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 74 ప్రకారం పదోన్నతుల ప్రక్రియ చేప ట్టాల్సి ఉన్నప్పటికీ, సీనియారిటీ అంశంపై కొందరు అధికారులు అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో వివాదాలు తలెత్తాయి. నేపథ్యంలోకమిటీనివేదిక, ప్రభుత్వ ఉత్తర్వులు, సంబంధిత నిబంధనలను సమావేశంలో సమీక్షించారు.

సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు ఎన్వోసీ

ప్రాజెక్టులో నీటిని పూర్తి స్థాయిలో నిల్వ చేసినప్పుడు బ్యాక్ వాటర్ కారణంగా ఛత్తీస్ గఢ్ పరిధిలోని కొన్ని ప్రాంతాలు ముంపునకు గురయ్యే అవకాశాలున్నాయన్నది ఆ రాష్ట్ర అభ్యంతరం. గతంలోనూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రిని కలిసి ప్రాజెక్టు వివరాలను వివరించి ఎన్వోసీ కోరారు. ఐఐటీ ఖరగ్‌పూర్ అధ్యయనంసమ్మక్క సాగర్ ప్రాజెక్టును మొదట కాంతనపల్లి వద్ద ప్రతిపాదించినప్పుడు ఆ ప్రాంతంలో 11,408 ఎకరాల భూమి ముంపునకు గురయ్యే అవకాశం ఉందని అంచనా వేశారు. భద్రతా మౌలిక సదుపాయాలతో పాటు 17 ఆదివాసీ గ్రామాలపై ప్రభావం పడుతుందని గుర్తించడంతో ముంపును తగ్గించేందుకు బ్యారేజీ నిర్మాణ ప్రాంతాన్ని తుపాకులగూడెంకు మార్చారు. ఐఐటీ ఖరగ్‌పూర్ అధ్యయనం ప్రకారం పూర్తి స్థాయి నీటి మట్టం వద్ద ఛత్తీస్‌గఢ్‌లో సుమారు 33 ఎకరాలు ముంపునకు గురి కానుంది. భారీ వరదల సమయంలోనూ ప్రభావిత ప్రాంతం వంద ఎకరాలకు మించదు. ఐఐటీ ఖరగ్‌పూర్ తన నివేదికను జులై 30న ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వానికి సమర్పించింది. అధ్యయనం కోసం ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం కోరిన రూ.9 కోట్ల 88లక్షలను తెలంగాణ ప్రభుత్వం ఏప్రిల్?లోనే చెల్లించింది. ములుగు జిల్లా తుపా

నమస్తే హైదరాబాద్
మీ గళం.. మా కలం...!
NAMASTHE HYDERABAD
తెలుగు దిన పత్రిక
RNI No: APTEL/2012/45237

ఉప్పల్ భగాయత్‌లో ఈ నెల 19వ తేదీ నుండి వైభవంగా లక్షదీపోత్సవం

☛ ఈ నెల 19 నుంచి 25వ తేదీ వరకు వారం రోజుల పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలు






తీర్థప్రసాద వితరణతో లక్షదీపోత్సవాలు ముగియనున్నాయి. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాలకు శ్రీ విద్యారణ్య భారతీ స్వామీజీ, శ్రీశ్రీశ్రీ విశ్వవిద్యా తీర్థ స్వామీజీ, శ్రీశ్రీ సద్గురు సోమయ్యన్ని లను ఆహ్వానించినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్తీక మాస పవిత్రతను చాటిచెప్పే ఈ లక్షదీపోత్సవంలో భక్తులు, స్థానిక ప్రజలు కుటుంబ సమేతంగా అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపాకటాక్షాలకు పాత్రులు కావాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. ఇతర వివరాల కోసం మేకల మధుసూధన్ రెడ్డి 9959988001 ఫోన్ నెంబర్ లో సంప్రదించాలన్నారు.

ఉప్పల్, నవంబర్ 17 (నమస్తే హైదరాబాద్): కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ఉప్పల్ భగాయత్‌లోని వెల్ఫేర్ అసోసియేషన్ ప్రాంగణంలో శ్రీ పరాభవ నామ సంవత్సర లక్షదీపోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు అసోసియేషన్ అధ్యక్షులు మేకల మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 19వ తేదీ గురువారం నుంచి 25వ తేదీ బుధవారం వరకు వరుసగా ఏడు రోజుల పాటు వివిధ ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నారు. ప్రతిరోజూ సాయంత్రం 5.30 గంటలకు కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి.ఈ ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, స్వామివారి కల్యాణోత్సవాలు, రుద్రాభిషేకాలు, మహా మంగళహారతి, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు.19 వ తేదీ గురువారం తొలిరోజు దీపారాధనతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి. శ్రీ సిద్ధి బుద్ధి సమేత విఘ్నేశ్వర స్వామివారి కల్యాణం, రుద్రాభిషేకం, మహా మంగళహారతి, తీర్థప్రసాద వితరణ నిర్వహిస్తారు.నవంబర్ 20, శుక్రవారం: శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి కల్యాణోత్సవం, రుద్రాభిషేకం, మహా మంగళహారతి, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు జరుగుతాయి.నవంబర్ 21, శనివారం: తులసీ దామోదరుల కల్యాణోత్సవం, రుద్రాభిషేకం, మహా మంగళహారతి, తీర్థప్రసాద వితరణ నిర్వహిస్తారు.నవంబర్ 22, ఆదివారం: శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి కల్యాణోత్సవం, రుద్రాభిషేకం, మహా మంగళహారతి, తీర్థప్రసాద వితరణ జరుగుతాయి. నవంబర్ 23, సోమవారం: శ్రీ శివపార్వతుల కల్యాణోత్సవంతో పాటు రుద్రాభిషేకం, మహా మంగళహారతి, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహిస్తారు.నవంబర్ 24, మంగళవారం: జ్వాలాతోరణ కార్యక్రమం, శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి కల్యాణోత్సవం, రుద్రాభిషేకం, మహా మంగళహారతి, తీర్థప్రసాద వితరణ జరుగుతాయి. నవంబర్ 25, బుధవారం: చివరి రోజున అయ్యప్ప స్వామివారి మహా పడిపూజ, రుద్రాభిషేకం, మహా మంగళహారతి, తీర్థప్రసాద వితరణతో లక్షదీపోత్సవాలు ముగియనున్నాయి.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాలకు శ్రీ విద్యారణ్య భారతీ స్వామీజీ, శ్రీశ్రీశ్రీ విశ్వవిద్యా తీర్థ స్వామీజీ, శ్రీశ్రీ సద్గురు సోమయ్యన్ని లను ఆహ్వానించినట్లు నిర్వాహకులు తెలిపారు.కార్తీక మాస పవిత్రతను చాటిచెప్పే ఈ లక్షదీపోత్సవంలో భక్తులు, స్థానిక ప్రజలు కుటుంబ సమేతంగా అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపాకటాక్షాలకు పాత్రులు కావాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. ఇతర వివరాల కోసం మేకల మధుసూధన్ రెడ్డి 9959988001 ఫోన్ నెంబర్ లో సంప్రదించాలన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఒక వరం



☛ మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్

చిలుకానగర్, నవంబర్ 17 (నమస్తే హైదరాబాద్): పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) ఒక వరంలా నిలుస్తోందని మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ అన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ ఆపరేషన్లు చేయించుకోవడానికి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.ఉమ్మడి చిలకానగర్ డివిజన్ పరిధిలోని చిలకానగర్ ప్రాంతానికి చెందిన లలిత, కల్పన, ఆదినారాయణతో పాటు బీరప్పగడ్డకు చెందిన లక్ష్మణ్‌కు ఆపరేషన్ ఖర్చుల నిమిత్తం మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ స్వయంగా వారి ఇళ్లకు వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా బాధితుల కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి యోగక్షేమాలను తెలుసుకున్నారు.అనంతరం ఆమె మాట్లాడుతూ, బాధితులకు ఆపరేషన్ల నిమిత్తం అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను త్వరితగతిన మంజూరు చేయించి బాధితులకు అందేలా ప్రత్యేక చొరవ తీసుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి ఆమె ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఏదుల్ల కొండల్ రెడ్డి, జల్లి మోహన్, యాదగిరి పోచయ్య, బీరప్పగడ్డ భాస్కర్, బంటి గౌడ్, తిరుపతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నాచారం సెయింట్ పీటర్స్ పాఠశాల వద్ద అయ్యప్ప స్వాముల ఆందోళన

☛ విద్యార్థుల మతపరమైన మనోభావాలను దెబ్బతీయొద్దంటూ నిరసన.. ఎస్‌హెచ్‌ఓ జోక్యంతో సద్దుమణిగిన వివాదం





నాచారం, నవంబర్ 17 (నమస్తే హైదరాబాద్):
నాచారం హెచ్‌ఎంటీ నగర్ డివిజన్ పరిధిలోని సెయింట్ పీటర్స్ పాఠశాలలో అయ్యప్ప మాలధారణలో ఉన్న విద్యార్థుల పట్ల పాఠశాల యాజమాన్యం వ్యవహరించిన తీరుపై వివాదం చెలరేగింది. ఈ ఘటనకు నిరసనగా అయ్యప్ప స్వాములు, హిందూ బంధువులు, స్థానిక బీజేపీ నాయకులు పెద్ద సంఖ్యలో పాఠశాల ఆవరణకు చేరుకుని యాజమాన్య వైఖరిని నిరసిస్తూ ఆందోళన చేపట్టారు.అయ్యప్ప మాలధారణలో ఉన్న విద్యార్థుల మతపరమైన మనోభావాలను గౌరవించాలని, వారిని ఇబ్బందులకు గురిచేసే విధంగా వ్యవహరించడం తగదని ఆందోళనకారులు డిమాండ్ చేశారు. దీంతో పాఠశాల ప్రాంగణంలో కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది.
సమాచారం అందుకున్న నాచారం ఎస్‌హెచ్‌ఓ రఘునాథ్ సంఘటనా స్థలానికి చేరుకుని ఇరువర్గాలతో చర్చలు జరిపారు. ఆయన ఆధ్వర్యంలో జరిగిన చర్చల అనంతరం పాఠశాల యాజమాన్యం ఆందోళనకారుల డిమాండ్లపై సానుకూలంగా స్పందించింది. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటామని లిఖితపూర్వకంగా హామీ ఇచ్చింది.యాజమాన్యం నుంచి స్పష్టమైన హామీ లభించడంతో అయ్యప్ప స్వాములు, బీజేపీ నాయకులు తమ ఆందోళనను విరమించారు. దీంతో పాఠశాల వద్ద నెలకొన్న ఉద్రిక్తత సద్దుమణిగింది.ఈ నిరసన కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, అయ్యప్ప స్వాములు, హిందూ బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నట్లు బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ తెలిపారు.

ఎర్రకుంటలో రూ.17 లక్షలతో సిమెంట్ రోడ్ల నిర్మాణం పనులను పరిశీలించిన బిఆర్ఎస్ నాయకులు మేడల మల్లికార్జున్ గౌడ్




☛ నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలి: ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

నాచారం, నవంబర్ 17 (నమస్తే హైదరాబాద్): ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని నాచారం 21వ డివిజన్ ఎర్రకుంట ప్రాంతంలో రూ.17 లక్షల వ్యయంతో చేపట్టిన సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. స్థానిక ప్రజలకు మెరుగైన రహదారి సదుపాయాలు కల్పించి, రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలనే లక్ష్యంతో ఈ అభివృద్ధి పనులను చేపట్టారు.ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పార్టీ నాయకుడు మేడల మల్లికార్జున గౌడ్ మంగళవారం కాలనీవాసులతో కలిసి నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల పురోగతిని సమీక్షించి, నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటిస్తూ నిర్ణీత గడువులో పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే సూచించినట్లు తెలిపారు. కాలనీలో రహదారి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే అభివృద్ధి పనుల ప్రధాన ఉద్దేశమని నాయకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ, ఎర్రకుంట అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న మేడల మల్లికార్జున గౌడ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆ ర్ఎస్ నాయకులు బేకులపల్లి రామచం్ దరా వు, మంగోలి శివ, ఎస్. వాసుదేవరావు, శ్రీధర్ లడ్డు, మాగ్నెట్ మల్లేష్, గొల్లూరి ప్రభా కర్, క్యాసగోని మల్లికార్జున్ గౌడ్, తండదా ఈశ్వర్, జబ్బార్, గీడి గణేష్, భాను, జూపల్లి, సాయి, పద్మ, శ్రవంతి, శోభ, శారద తదితరులు, కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

ప్రతి నిరుపేద కుటుంబానికి సంక్షేమ పథకం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

☛ రాష్ట్రంలో నెలకు రూ.114 కోట్ల అదనపు భారంతో 4.63 లక్షల కొత్త పింఛన్లు మంజూరు
☛ ఈ నెల 19 నుంచి ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం అమలు
☛ కోటి 20 లక్షల కుటుంబాలకు ప్రయోజనం: శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి



ఉప్పల్, నవంబర్ 17 (నమస్తే హైదరాబాద్): రాష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబానికి ఏదో ఒక సంక్షేమ పథకం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నెలకు అదనంగా రూ.114 కోట్ల ఆర్థిక భారాన్ని భరిస్తూ కొత్తగా 4.63 లక్షల పింఛన్లను మంజూరు చేసిందని వెల్లడించారు. ఈ నెల 19వ తేదీ నుంచి ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా కోటి 20 లక్షల కుటుంబాలకు ప్రయోజనం చేకూరనుందని పేర్కొన్నారు.మంగళవారం ఉప్పల్ నియోజకవర్గంలోని ఎస్‌వీఎం ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కొత్తగా మంజూరైన చేయూత పింఛన్ల ధ్రువీకరణ పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పట్నం మహేందర్ రెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్, నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి పరమేశ్వర్ రెడ్డి, జోనల్ కమిషనర్ రాధికా గుప్తా, డిప్యూటీ కమిషనర్ ఆనంద్ తదితరులతో కలిసి పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు..ఈ సందర్భంగా పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఏళ్ల తరబడి కొత్త పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న లబ్ధిదారులకు ప్రభుత్వం తీపి కబురు అందించిందన్నారు. మేడ్చల్ జిల్లాలో కొత్తగా 25,558 మందికి పింఛన్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గంలో మొత్తం 4,278 కొత్త పింఛన్లు మంజూరయ్యాయని వెల్లడించారు. ఇందులో కాప్రా డివిజన్‌లో 1,271 మందికి, నాచారం డివిజన్‌లో 1,186 మందికి, ఉప్పల్ డివిజన్‌లో 1,821 మందికి పింఛన్లు మంజూరైనట్లు వివరించారు.ఈ నెల 19 నుంచి అమల్లోకి రానున్న ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం ద్వారా కోటి 20 లక్షల కుటుంబాలకు ప్రయోజనం కలగనుందని తెలిపారు. 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన కుటుంబ యజమానికి ఈ బీమా వర్తిస్తుందని, దురదృష్టవశాత్తు కుటుంబ యజమాని మరణిస్తే బాధిత కుటుంబానికి బీమా కింద రూ.5 లక్షల తక్షణ ఆర్థిక సహాయం అందుతుందని వివరించారు. ఇందిరమ్మ ఇళ్లను కూడా అర్హులైన స్థానిక లబ్ధిదారులకే అందించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఉప్పల్ నియోజకవర్గంలో చెరువుల అభివృద్ధికి ఇటీవల రూ.150 కోట్లు కేటాయించామని, భవిష్యత్తులో మరిన్ని నిధులు తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కొత్త పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకుని ఇంకా మంజూరు కాని అర్హులైన వారందరికీ పింఛన్లు మంజూరు చేయాలని ప్రభుత్వ చీఫ్ విప్‌ను కోరారు. ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు మాట్లాడుకుందామని, మిగతా సమయాల్లో పార్టీలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు దివ్యాంగులకు నెలకు రూ.6 వేల పింఛన్ అందించాలని కోరారు.మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్, ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి పథకాల ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు లబ్ధి చేకూరుతోందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబానికి సంక్షేమ పథకం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు.

పీవీ విజ్ఞాన కేంద్రం అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి



☛ హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

హనుమకొండ, నవంబర్ 17, (నమస్తే హైదరాబాద్) : పీవీ విజ్ఞాన కేంద్రంలో ఆర్ట్ గ్యాలరీకి సంబంధించిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలో మాజీ ప్రధాని పీవీ నరసింహారావు పేరిట నిర్మిస్తున్న పీవీ విజ్ఞాన కేంద్రం అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. విజ్ఞాన కేంద్రంలోని ఫోటో గ్యాలరీ, మ్యూజియం, కాన్ఫరెన్స్ హాలు, ప్రాంగణంలో నాటిన మొక్కలను, పరిసరాలను జిల్లా కలెక్టర్ పరిశీలించి పనుల పురోగతిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ పీవీ విజ్ఞాన కేంద్రంలో అభివృద్ధి పనులు దాదాపుగా పూర్తయ్యాయని, ఆర్ట్ గ్యాలరీ లో పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఆర్ట్ గ్యాలరీకి సంబంధించిన పనులను ఆర్కిటెక్చర్ పర్యవేక్షణలో జరుగుతున్నాయని తెలిపారు. ఆర్ట్ గ్యాలరీలో మాజీ ప్రధాని పీవీ నరసింహారావు విగ్రహం ఏర్పాటు, సీసీ కెమెరాలు, విద్యుత్ దీపాలు, తదితర పనులను త్వరగా పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ప్రాంగణంలో నాటిన మొక్కల సంరక్షణకు చర్యలు చేపట్టాలన్నారు. పనులు పూర్తి చేసి వచ్చే నెలలో ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ సృజన, కుడా సిపిఓ అజిత్ రెడ్డి, ఈ ఈఈ భీమ్ రావు, తహసీల్దార్ రాజేష్, డీఈలు, ఏఈలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

నమస్తే హైదరాబాద్
మీ గళం.. మా కలం...!
NAMASTHE HYDERABAD
తెలుగు దిన పత్రిక
RNI No: APTEL/2012/45237

షామీర్‌పేట చికెన్ సెంటర్ అసోసియేషన్ సమావేశం.. సీఐని మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర నాయకులు



షామీర్‌పేట, నవంబర్ 17 (నమస్తే హైదరాబాద్):షామీర్‌పేట పరిధిలో చికెన్ సెంటర్ యజమానుల సమస్యల పరిష్కారం, అసోసియేషన్ బలోపేతమే లక్ష్యంగా చికెన్ సెంటర్ అసోసియేషన్ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర చికెన్ సెంటర్ అసోసియేషన్ అధ్యక్షుడు జి. రాజు, ఉపాధ్యక్షుడు వరుణ్ యాదవ్, రాష్ట్ర కమిటీ సభ్యుడు నాగరాజు తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా స్థానిక చికెన్ సెంటర్ యజమానులతో వ్యాపార నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలు, సంఘం అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. వ్యాపారులు అందరూ ఐక్యంగా ఉంటూ సంఘం బలోపేతానికి కృషి చేయాలని రాష్ట్ర నాయకులు సూచించారు.అనంతరం రాష్ట్ర నాయకులతో కూడిన అసోసియేషన్ ప్రతినిధుల బృందం షామీర్‌పేట పోలీస్ స్టేషన్‌ను సందర్శించి స్థానిక సీఐని మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా సీఐని శాలువాతో సన్మానించి, చికెన్ సెంటర్ల నిర్వహణలో వ్యాపారులు ఎదుర్కొంటున్న క్షేత్రస్థాయి సమస్యలు, పరిస్థితులను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.ఈ సమావేశం, పోలీస్ అధికారితో జరిగిన భేటీ విజయవంతం కావడానికి సహకరించిన షామీర్‌పేట పరిధిలోని చికెన్ సెంటర్ యజమానులందరికీ రాష్ట్ర నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

రామంతపూర్ ఓల్డ్ బస్తీలో విద్యుత్ సమస్యలపై కాంగ్రెస్ నాయకుల క్షేత్రస్థాయి పరిశీలన



- రోడ్డుకు వేలాడుతున్న విద్యుత్ తీగలు, విరిగిన స్తంభాలను వెంటనే తొలగించి కొత్త స్తంభాలు ఏర్పాటు చేయాలని అధికారులకు విజ్ఞప్తి

రామంతపూర్, నవంబర్ 17 (నమస్తే హైదరాబాద్):రామంతపూర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ రామంతపూర్ బస్తీలో మంగళవారం నిర్వహించిన బస్తీబాట కార్యక్రమంలో స్థానిక విద్యుత్ సమస్యలు ప్రధానంగా చర్చకు వచ్చాయి. రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ రఫీక్ ఆధ్వర్యంలో డీఈ రవీందర్, ఏఈ మేఘనాథ్‌లతో కలిసి నాయకులు బస్తీలో పర్యటించి స్థానికంగా నెలకొన్న విద్యుత్ సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు.
ఈ సందర్భంగా బస్తీలో పలు చోట్ల రోడ్డుకు అడ్డంగా, ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ తీగలను పరిశీలించారు. అలాగే విరిగిపోయిన విద్యుత్ స్తంభాలు, వంగిపోయిన స్తంభాలు, ఇతర విద్యుత్ సంబంధిత సమస్యలను అధికారులకు వివరించారు. ముఖ్యంగా రాకపోకలు సాగించే ప్రజలకు, చిన్నారులకు, వాహన దారులకు ప్రమాదకరంగా మారిన వేలాడే విద్యుత్ తీగలను తక్షణమే సరిచేయాలని కోరారు.
ప్రమాదకరంగా మారిన పాత, విరిగిన విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్త స్తంభాలను ఏర్పాటు చేయాలని, అవసరమైన ప్రాంతాల్లో విద్యుత్ తీగలను సక్రమంగా అమర్చాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని కోరారు.
బస్తీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం ద్వారా వాటి పరిష్కారానికి కృషి చేయడమే బస్తీబాట కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని నాయకులు పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో మహమ్మద్ ముస్తాక్, నార్ల అశోక్, ఎండీ మతిన్, నరసింహా, నరేష్, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

యూనిసెఫ్ సహకారంతో 'లిజనింగ్ టు చిల్డన్' కార్యక్రమంపై సీఎంసీ అవగాహన సదస్సు



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి న్యూస్ : యూనిసెఫ్ సహకారంతో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 'లిజనింగ్ టు చిల్డన్' కార్యక్రమంపై మంగళవారం సీఎంసీ కమిషనర్ కార్యాలయ ఆడిటోరియంలో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సం దర్భంగా సీఎంసీ కమిషనర్ సృజన ,యూనిసెఫ్ సాంకేతిక బృందం అధికారులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, జోనల్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లు, యూసీడీ సిబ్బందికి కార్యక్రమ లక్ష్యాలు, అమలు విధానాలు, మార్గదర్శకాలపై అవగాహన కల్పించారు.ఐక్యరాజ్యసమితి బాలల హక్కుల ఒప్పందంలోని ఆర్టికల్ 12 ఆధారంగా రూపొందించిన ఈ కార్యక్రమం ద్వారా పట్టణ ప్రణాళిక, అభివృద్ధి పనుల్లో పిల్లల అభిప్రాయాలకు ప్రాధాన్యత కల్పించడమే లక్ష్యమని వివరించారు. రోడ్లు, ఫుట్‌పాత్‌లు, పార్కులు, పాఠశాలలు, ప్రజా రవాణా, పారిశుద్ధ్యం వంటి అంశాలపై పిల్లల అభిప్రాయాలను సేకరించేందుకు భద్రతా మ్యాపింగ్, గ్రూప్ చర్చలు, చిత్రాల ద్వారా అభిప్రాయాల సేకరణ వంటి పద్ధతులను వివరించారు.సీఎంసీ పరిధిలోని అన్ని వార్డుల్లో ఎల్ టి సి కార్యక్రమాన్ని అమలు చేయాలని కమిషనర్ ఆదేశించారు. యూసీడీ సిబ్బంది పిల్లలతో సంప్రదింపులు నిర్వహించి వారి సమస్యలు, సూచనలను నమోదు చేయాలని, సంబంధిత శాఖలు వాటిని మున్సిపల్ ప్రణాళికలు, అభివృద్ధి పనుల్లో చేర్చాలని సూచించారు. పిల్లల సూచనలపై తీసుకున్న చర్యలను తిరిగి వారికి తెలియజేసేలా ఫీడ్‌బ్యాక్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని తెలిపారు.పిల్లల భాగస్వామ్యంతో సురక్షితమైన, సమ్మిళితమైన, పిల్లలకు అనుకూలమైన నగరాల నిర్మాణమే ధ్యేయమని కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని అధికారులు పేర్కొన్నారు.

ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ పారదర్శకంగా, ఖచ్చితంగా జరగాలి

- ఎస్.ఐ.ఆర్ రోల్ అబ్జర్వర్ హరిచందన

హనుమకొండ, నవంబర్ 17 (నమస్తే హైదరాబాద్) :అర్హత కలిగిన ప్రతి ఓటరు తుది జాబితాలో ఉండే విధంగా, ఎన్నికల సంఘం నియమ నిబంధనలకు అనుగుణంగా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియను నిర్వహించాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఎస్.ఐ.ఆర్ రోల్ అబ్జర్వర్ హరిచందన అధికారులను ఆదేశించారు. మంగళవారం హనుమకొండకు విచ్చేసిన రోల్ అబ్జర్వర్ హరిచందన, స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ తీరుతెన్నులను, అభ్యంతరాల వివరాలను బూత్ లెవల్ ఆఫీసర్లను (బిఎల్వో) అడిగి తెలుసుకున్నారు. ఫామ్ 6, 7, 8 కొత్త దరఖాస్తులను సక్రమంగా పరిష్కరించారా లేదా అని ఆరా తీశారు. విచారణలు నిర్వహించిన తీరును, ఇంటింటి సర్వే పర్యవేక్షణ వివరాలను పరిశీలించారు. బీఎల్ఓలు క్షేత్రస్థాయిలో ఇంటింటికీ వెళ్లి సేకరించిన వివరాలను, ఫీల్డ్ వెరిఫికేషన్ నివేదికలను సమీక్షించారు. మరణించిన, శాశ్వతంగా వలస వెళ్లిన లేదా రెండు చోట్ల ఓటు ఉన్న (ఏస్డిడి) వారి పేర్లను జాబితా నుండి



తొలగించేటప్పుడు నిబంధనలను కచ్చితంగా పాటించారా లేదా అని ఈఆర్వో/ఆర్డీఓ ని అడిగి తెలుసుకున్నారు. సూపర్-చెకింగ్ లో భాగంగా ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లు (ఈఆర్వో) ఆమోదించిన మరియు తిరస్కరించిన దరఖాస్తులను (కొత్త ఓటర్ల చేర్పులు, తొలగింపులు, మార్పులు) రోల్ అబ్జర్వర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, ఎస్.ఐ.ఆర్ లో భాగంగా మొదటి విడతలో మరణించిన, శాశ్వతంగా వలస వెళ్లిన మరియు రెండు చోట్ల ఓటు ఉన్న 1,01,697 మంది పేర్లు ఎస్ డిడి జాబితాలో ఉన్నాయని తెలిపారు. రెండో విడత నోటీసుల ప్రక్రియలో భాగంగా 970 మందిని అనర్హులుగా గుర్తించినట్లు వివరించారు. ఫామ్ 6, 7, 8 లకు సంబంధించి ఎలాంటి పెండింగ్ లేదని, నోటీసుల పరిశీలన పూర్తి అయ్యిందని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయి విచారణకు బూత్ లెవల్ ఏజెంట్లు (బిఎల్ఏ) కూడా హాజరయ్యారని, ప్రతి గురువారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి ఇప్పటి కప్పుడు పూర్తి సమాచారం మరియు జాబితాను అందిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అన్ని ఏఎస్ డిడి జాబితాలను ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాలతో పాటు జిల్లా వెబ్‌సైట్‌లో కూడా ప్రజలకు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.అలాగే, ఎలక్టోరల్ లిటరసీ క్లబ్ (ఈఎల్సి) కు సంబంధించిన క్విజ్, వ్యాసరచన పోటీలు రేపు కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రవి, ఆర్డీవో వెంకటేష్, హనుమకొండ మరియు ఖాజీపేట తహసీల్దార్లు రవీందర్ రెడ్డి, రాజు, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ జగత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ చేయూత పింఛన్లు అందిస్తాం

: ఎమ్మెల్యే గాంధీ

నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి న్యూస్ : అర్హులైన ప్రతి ఒ క్కరికీ చేయూత పింఛన్లు అందించి ఆర్థిక భరోసా కల్పిస్తామని చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ తెలిపారు. పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని, సామాజిక భద్రత ప్రతి ఒక్కరి హక్కు అని పేర్కొన్నారు.గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని కాజాగూడ చెరువు సమీపంలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా ఆడిటోరియంలో నిర్వహించిన నూతన చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని 1,080 మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, కల్లుగీత, చేనేత కార్మికులకు అండగా నిలుస్తున్నారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 4.5 లక్షల మందికి చేయూత పింఛన్లు అందిస్తున్నట్లు చెప్పారు. పింఛన్లు కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాకుండా గౌరవప్రదమైన జీవనానికి భరోసా కల్పిస్తాయన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నామని, సన్నబియ్యం పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు



ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు వంటి పథకాలను అమలు చేస్తున్నట్లు వివరించారు.శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మొత్తం 3,149 మందికి పింఛన్లు మంజూరయ్యాయని తెలిపారు. వీరిలో శేరిలింగంపల్లి సర్కిల్‌లో 1,080 మంది, చందానగర్ సర్కిల్‌లో 957 మంది, అల్విన్ కాలనీ సర్కిల్‌లో 1,112 మంది ఉన్నారని పేర్కొన్నారు. వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, ఈత, కల్లుగీత కార్మికులు, చేనేత కార్మికులు, పైలేరియా బాధితులు, డయాలసిస్ రోగులకు పింఛన్లు మంజూరయ్యాయని తెలిపారు.కార్యక్రమంలో జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ మాలెంపాటి, డిప్యూటీ కమిషనర్ ఇస్లావత్ సేవా, యాదవ కో-ఆపరేటివ్ చైర్మన్ రఘునాథ్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు హమీద్ పటేల్, రాగం నాగేందర్ యాదవ్, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి ట్రక్ పార్క్ భూములను అమ్మొద్దంటూ కొవ్వొత్తులతో స్థానికుల నిరసన



నమస్తే హైదరాబాద్, నవంబర్ 17(కూకట్ పల్లి): భవిష్యత్ తరాల జీవితాల్లో వెలుగులు నింపాలి. అంధకారం చేయొద్దంటూ నినాదాలు కూకట్‌పల్లి ట్రక్ పార్క్ భూములను ప్రభుత్వం అమ్మకానికి పెట్టడాన్ని నిరసిస్తూ మంగళవారం సాయంత్రం స్థానికులు కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ, భవిష్యత్ తరాలకు ఉపయోగపడాల్సిన భూములను కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, ప్రభుత్వాలు భూములను అమ్ముకుంటూ



పోతే రాబోయే తరాలకు మనం ఏమి అందించగలమని ప్రశ్నించారు. భవిష్యత్ తరాల జీవితాల్లో వెలుగులు నింపాలి కానీ, వారి భవిష్యత్తును అంధకారం చేయొద్దని విజ్ఞప్తి చేశారు. కూకట్‌పల్లి ట్రక్ పార్క్ భూములను విక్రయించకుండా ప్రజా అవసరాల కోసం కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, స్థానికులు, అసోసియేషన్ సభ్యులు
పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థినులకు శానిటరీ కిట్ల పంపిణీ

- విద్యార్థినుల ఆరోగ్యం, పరిశుభ్రతకు ప్రాధాన్యతనివ్వాలి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



జనగాం జిల్లా దేవరుప్పుల(నమస్తే హైదరాబాద్) : దేవరుప్పుల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో మంగళవారం విమెన్ ఎంపవర్మెంట్ అఫ్ తెలుగు అసోసియేషన్), విక్కీ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో



విద్యార్థినులకు శానిటరీ కిట్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి మామిడాల యశస్విని రెడ్డి హాజరయ్యారు. వ్యవస్థాపకురాలు, చైర్‌పర్సన్ శ్రీమతి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థినుల ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా బాలికలు రుతుక్రమ సమయంలో పాటించాల్సిన పరిశుభ్రత, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఆరోగ్యంపై సరైన అవగాహన కల్పించడంతో పాటు అవసరమైన పరిశుభ్రత ఉత్పత్తులను అందించడం ద్వారా విద్యార్థినుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించవచ్చని తెలిపారు.విద్యార్థినుల ఆరోగ్యం, సంక్షేమం, విద్యాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని మరియు విక్కీ ఫౌండేషన్ సంయుక్తంగా చేపట్టిన ఈ కార్యక్రమం అభినందనీయమని అన్నారు. మహిళా సాధికారత అనేది కేవలం అవకాశాలు కల్పించడమే కాకుండా, బాలికల ఆరోగ్యం, ఆత్మగౌరవం, భవిష్యత్తు పట్ల బాధ్యతగా వ్యవహరించడం కూడా అని పేర్కొన్నారు.
గ్రామీణ ప్రాంతాల్లోని బాలికలకు అవసరమైన ఆరోగ్య అవగాహన, సహాయ సహకారాలు అందించేందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని వారు అన్నారు.
ఈ కార్యక్రమంలో, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, ప్రతినిధులు, విక్కీ ఫౌండేషన్ సభ్యులు, ఎస్ ఓ రజిత, ఎంఈఓ రాజేందర్,మండల అధ్యక్షుడు దావేర అనిల్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు,

నమస్తే హైదరాబాద్
మీ గళం.. మా కలం...!
NAMASTHE HYDERABAD
తెలుగు దిన పత్రిక
RNI No: APTEL/2012/45237

సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

- నవంబర్ 19 నుంచి డిసెంబర్ 4 వరకు ఆంక్షలు
- అనుమతి లేకుండా ధర్నాలు, ర్యాలీలు, సభలకు అవకాశం లేదు
- భారీ శబ్దాలతో డీజే వినియోగంపై నిషేధం
- నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, / సయ్యద్ జహీర్ / నవంబర్ 17 (నమస్తే హైదరాబాద్):సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు సిటీ పోలీస్ యాక్ట్‌ను అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ సాధన రష్మీ పెరుమాళ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ 19వ తేదీ ఉదయం 6 గంటల నుంచి డిసెంబర్ 4వ తేదీ ఉదయం 6 గంటల వరకు పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఆంక్షలు అమలులో ఉంటాయని వెల్లడించారు. ఈ సమయంలో ముందస్తు అనుమతి లేకుండా ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, బహిరంగ సభలు, సమావేశాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. ఆయా కార్యక్రమాలు నిర్వహించాలనుకునే వారు సంబంధిత ఏసీపీ అధికారుల నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరిగా పొందాలని సూచించారు. అలాగే బండ్ల పేరుతో వివిధ కారణాలను చూపుతూ సంస్థలు, కార్యాలయాలను బలవంతంగా మూసివేయాలని ఒత్తిడి చేయడం, బెదిరింపులకు పాల్పడడం వంటి చర్యలకు దిగితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

డీజే శబ్దాలపై నిషేధం..

ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని భారీ శబ్దాలతో కూడిన డీజే సౌండ్‌ల వినియోగంపై కూడా నిషేధాజ్ఞలు విధించారు. నవంబర్ 19 ఉదయం 6 గంటల నుంచి డిసెంబర్ 4 ఉదయం 6 గంటల వరకు ఈ నిషేధం అమలులో ఉంటుందని తెలిపారు. చిన్న పిల్లలు, వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారు, విద్యార్థులకు శబ్ద కాలుష్యం వల్ల ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. మైక్‌సెట్ వినియోగం తప్పనిసరి అయిన సందర్భాల్లో సంబంధిత డివిజన్ ఏసీపీ అధికారుల నుంచి అనుమతి పొందాలని సూచించారు. నిబంధనలను ఉల్లంఘించి డీజేలను వినియోగించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆంక్షలను ఉల్లంఘించే వారిపై భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 223తో పాటు సంబంధిత సిటీ పోలీస్ యాక్ట్, పోలీస్ యాక్ట్ నిబంధనల ప్రకారం కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. ప్రజలు పోలీసుల ఆదేశాలను పాటిస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని పోలీస్ కమిషనర్ సాధన రష్మీ పెరుమాళ్ కోరారు.

కూకట్‌పల్లిలో 18వ కలశాల అష్టాదశ మహా పడిపూజ మహోత్సవం



అయ్యప్పస్వామి దివ్య దర్శనము గావించుకొని తీర్థప్రసాదములు స్వీకరించి, శ్రీ అయ్యప్పస్వామి కృపకు పాత్రులు కాగలరని నిర్వాహకులు మనవి చేశారు.

ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బంది ఏర్పాట్లు చేయాలి

- అధికారులకు జిల్లా కలెక్టర్ హైమావతి ఆదేశం
- నవంబర్ 19న సిద్దిపేటలో ఇందిరమ్మ చీరలు, కుటుంబ బీమా పథకాల ప్రారంభం





సిద్దిపేట జిల్లా ప్రతినిధి, / సయ్యద్ జహీర్ / నవంబర్ 17 (నమస్తే హైదరాబాద్):రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఈ నెల 19న సిద్దిపేట జిల్లా కేంద్రంలో చేపట్టనున్న పర్యటనను సమన్వయంతో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కట్టా హైమావతి అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో మంగళవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో పోలీస్ కమిషనర్ సాధన రష్మీ పెరుమాళ్‌తో కలిసి జిల్లా స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి వివిధ శాఖలకు అప్పగించిన బాధ్యతలు, చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 19న ముఖ్యమంత్రి హెలికాప్టర్ ద్వారా సిద్దిపేటకు చేరుకుని, అక్కడి నుంచి నిర్ణయించిన మార్గంలో సభా ప్రాంగణానికి చేరుకుంటారని తెలిపారు. అనంతరం భారీ బహిరంగ సభలో ఇందిరమ్మ చీరల పంపిణీ, ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాలను ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రతి శాఖకు కేటాయించిన పనులను బాధ్యతాయుతంగా నిర్వహించి, ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. సభకు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరు కానున్నందున వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా పాసుల జారీ, వేదిక నిర్మాణం, ప్రజలకు సరిపడా కుర్చీలు, తాగునీటి సౌకర్యం, తాత్కాలిక మరుగుదొడ్లు, నిరంతర విద్యుత్ సరఫరా, ధ్వని వ్యవస్థలను ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా వైద్య శిబిరాలు, అంబులెన్సులు, హెలిప్యాడ్, పటిష్టమైన పోలీసు బందోబస్తు, వాహనాల పార్కింగ్ తదితర ఏర్పాట్లను ముందస్తుగానే పూర్తి చేయాలని ఆదేశించారు. పోలీస్ కమిషనర్ సాధన రష్మీ పెరుమాళ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అన్ని శాఖల అధికారులు పోలీసు శాఖతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మికి రణ్, జిల్లా అటవీ శాఖ అధికారి పద్మజారాణి, సిద్దిపేట, హుస్నా బాద్ ఆర్డీవోలు సదానందం, రామ్మూర్తి, వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి



జనగాం జిల్లా దేవరుప్పుల(నమస్తే హైదరాబాద్) : దేవరుప్పుల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో 31 మంది అరులైన లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు చేతుల మీదుగా అందజేసిన పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి మామిడాల యశ్వినీ రెడ్డి,ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి మాట్లాడుతూ. పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు ఆడపిల్లల వివాహాలు తల్లిదండ్రులకు భారం కాకుండా ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ ఆర్థిక సహాయం తమ కుటుంబాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డికి హృదయపూర్వక,కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో,అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు, పాల్గొన్నారు,

రేపు నిర్వహించే సీఎం సభకు పకడ్బంది ఏర్పాట్లు చేయాలి

- అధికారులకు మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశం
- బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా అధికారులు.. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నేతలు..







సిద్దిపేట జిల్లా ప్రతినిధి, / సయ్యద్ జహీర్ / నవంబర్ 17 (నమస్తే హైదరాబాద్):నవంబర్ 19న గురువారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొననున్న భారీ బహిరంగ సభకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. సిద్దిపేట బైపాస్ రోడ్డులోని నాగదేవత ఆలయం సమీపంలో ఏర్పాటు చేస్తున్న సభా ప్రాంగణాన్ని మంగళవారం ఆయన సందర్శించి ఏర్పాట్ల పురోగతిని పరిశీలించారు. సభకు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరుకానున్న నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజల వాహనాల పార్కింగ్, బారికేడింగ్, విద్యుత్ దీపాల ఏర్పాటు, భద్రత, తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. సభా వేదిక నిర్మాణంతో పాటు మిగిలిన పనులన్నింటినీ త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ నెల 19న సిద్దిపేట వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలోనే తొలిసారిగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించనున్నారు. అదే రోజు మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకుని ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని కూడా చేపట్టనున్నారు. ప్రజాపాలన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతో పాటు, రానున్న రోజుల్లో అమలు చేయనున్న పథకాలు, కార్యక్రమాలపై ముఖ్యమంత్రి సభలో ప్రసంగించనున్నారు. ఈ సభకు సిద్దిపేటతో పాటు గజ్వేల్, దుబ్బాక, జనగామ, హుస్నాబాద్, మానకొండూర్, సిరిసిల్ల, వేములవాడ, నర్సాపూర్, మెదక్ నియోజకవర్గాలతో పాటు పరిసర ప్రాంతాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరానున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కట్టా హైమావతి, ప్రభుత్వ సలహాదారు వి హనుమంత రావు, ప్రభుత్వ విప్ వేముల వీరేశం, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. అంతకుముందు ముఖ్యమంత్రి పాదయాత్ర ప్రారంభం కానున్న ముస్తాబాద్ చౌరస్తాను జిల్లా కలెక్టర్ కట్టా హైమావతి, పోలీస్ కమిషనర్ సాధన రష్మీ పెరుమాల్‌తో కలిసి పరిశీలించారు.

ఘనంగా ఎమ్మెల్యే నవీన్ యాదవ్ జన్మదిన వేడుకలు



- ప్రభుత్వ ఆసుపత్రి వద్ద కేక్ కటింగ్.. పేదలకు అన్నదానం..

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, / సయ్యద్ జహీర్ / నవంబర్ 17 (నమస్తే హైదరాబాద్):
జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ జన్మదినంను పురస్కరించుకుని మంగళవారం సిద్దిపేటలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో ఎతిహాద్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ యూఐ రాష్ట్ర కార్యదర్శి సన, తొడెంగల రజిని ముదిరాజ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నర్వహించారు. అనంతరం ఆసుపత్రికి వచ్చిన రోగులు, వారి సహాయకులు, నిరుపేదలకు అన్నదానం చేశారు. జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం అభినందనీయమని సిద్దిపేట జిల్లా ప్రజలు పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు తప్పెట శంకర్, మాజీ కౌన్సిలర్ సాకి బాల్ లక్ష్మి ఆనంద్, ఆలకుంట మహేందర్, కాంగ్రెస్ నాయకులు గుండు రవితేజ, చెంగిరెడ్డి అంజిరెడ్డి, గ్యార రవి, కిషన్
తదితరులు పాల్గొన్నారు.

పిఏ సి ఎస్ సిఎస్ ధర్మసాగర్ ఆధ్వర్యంలో పీపీసీ పెద్దపెండ్యాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

- రైతులకు మద్దతుగా ధాన్యం కొనుగోళ్లకు పటిష్ట ఏర్పాట్లు



ధర్మసాగర్, నవంబర్,17, నమస్తే హైదరాబాద్ :ధర్మసాగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో పెద్దపెండ్యాల గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తెలంగాణ మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే శ్రీ కడియం శ్రీహరి ప్రారంభించారు.
ఈ సందర్భంగా రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం నిర్ణయించిన నిబంధనల ప్రకారం సకాలంలో కొనుగోలు చేసి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులు, సిబ్బందికి సూచించారు. రైతులకు అందుబాటులో ఉండే విధంగా కొనుగోలు కేంద్రంలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో హనుమకొండ డీసీవో భూక్య మోహన్ నోడల్ ఆఫీసర్ కృష్ణవేణి , మండల కాంగ్రెస్ అధ్యక్షులు, పెద్దపెండ్యాల గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు వివిధ గ్రామ సర్పంచ్ లు గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.
అలాగే పీఏసీఎస్ ధర్మసాగర్ డైరెక్టర్లు బొడ్డు లెనిన్, జంగా వీరయ్య, పీఏసీఎస్ ధర్మసాగర్ సెక్రటరీ పింగిలి రాజిరెడ్డి, పెద్దపెండ్యాల పీపీసీ సెంటర్ ఇన్‌చార్జి కలకోటి మురళీకృష్ణ, కార్యాలయ సిబ్బంది ఆవుల కుమారస్వామి, బొడ్డు ప్రభుదేవ్, పోలుమారి ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ కొనుగోలు ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ ధర్మసాగర్ నిర్వాహకులు కోరారు.

వీధి కుక్కల దాడిలో ఆరు గొర్రెలు మృతి 80,000 నష్టం..పరిహారం ఇవ్వాలని గ్రామస్తుల డిమాండ్





జనగాం జిల్లా దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) : దేవరుప్పుల మండలం దేవరుప్పుల గ్రామానికి చెందిన రాసాల కరయ్య సోమవారం 70 గొర్రెలు అర్ధరాత్రి దాటిన తర్వాత గొర్రెల మందపై వీధి కుక్కలు ఒక్కసారిగా దాడి చేశాయి. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడిన ఆరు గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయి. ఉదయం లేచి చూసేసరికి గొర్రెలు మృతి చెంది కనిపించడంతో కన్నీరు మున్నీరయ్యాడు. కుక్కల దాడిలో సుమారు 80,000 వరకు ఆస్తి నష్టం వాటిల్లిందని జీవనాధారమైన గొర్రెలు చనిపోవడంతో తన కుటుంబం రోడ్డున పడిందని బాధితుడు వాపోయాడు. సమాచారం అందుకున్న స్థానిక గ్రామస్తులు సంఘటన స్థలానికి చేరుకుని రైతుకు ధైర్యం చెప్పారు. గ్రామాల్లో రోజు రోజుకు వీధి కుక్కల బెడద ఎక్కువవుతోందని. అధికారులు వెంటనే స్పందించి వీధి కుక్కల రక్షణ చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. తీవ్రంగా నష్టపోయిన బాధిత రైతు రాసాల కర్రయ్య కు ప్రభుత్వం వెంటనే పరిహారం అందించి న్యాయం చేయాలని కోరారు.

పెన్షనరీ బకాయిల కోసం నల్లజెండాలతో నిరసన

- సీఎం రేవంత్ రెడ్డి సిద్దిపేట పర్యటనలో ఆందోళనకు రిటైర్డ్ ఉద్యోగుల పిలుపు
- బకాయిలు అందక 283 మంది రిటైర్డ్ ఉద్యోగులు మృతి చెందడం బాధాకరం కోహెడ చంద్రమౌళి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి / సయ్యద్ జహీర్ / నవంబర్ 17 (నమస్తే హైదరాబాద్): పదవీ విరమణ పొందిన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు రావాల్సిన పెన్షనరీ బకాయిలను ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్-తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కోహెడ చంద్రమౌళి డిమాండ్ చేశారు. మార్చి 2024 నుంచి పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న జీపీఎఫ్, కమ్యూటేషన్ తదితర బకాయిలను వడ్డీతో సహా వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ నెల 19న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్దిపేట జిల్లా పర్యటన సందర్భంగా నిర్వహించే కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగులందరూ నల్లజెండాలతో నిరసన తెలపాలని ఆయన పిలుపునిచ్చారు.
ఈ సందర్భంగా చంద్రమౌళి మాట్లాడుతూ.. జీవితకాలం ప్రభుత్వానికి సేవలందించి పదవీ విరమణ పొందిన ఉద్యోగులు తమకు రావాల్సిన సొంత సొమ్ము కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగుల జీవితకాలపు పొదుపు అయిన జీపీఎఫ్, కమ్యూటేషన్ బకాయిలు సకాలంలో అందక అనేక కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. బకాయిలు అందక ఇప్పటికే 283 మంది రిటైర్డ్ ఉద్యోగులు మరణించినా ప్రభుత్వం స్పందించకపోవడం అత్యంత బాధాకరమని విమర్శించారు. హైకోర్టు ప్రకటించిన 10 శాతం వడ్డీతో సహా బకాయిలను కోర్టును ఆశ్రయించిన వారితో పాటు కోర్టుకు వెళ్లని పెన్షనర్లందరికీ ఏకమొత్తంలో చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు జీపీఎఫ్, కమ్యూటేషన్ బకాయిలు అందని వారికి వెంటనే చెల్లింపులు జరపాలని, డీఏ బకాయిలను విడతలవారీగా కాకుండా ఒకే బిల్లులో చెల్లించాలని కోరారు. బకాయిలు అందక మరణించిన రిటైర్డ్ ఉద్యోగుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులు, ఉన్నతాధికారులకు పలుమార్లు విజ్ఞప్తులు చేసినా, అనేక ఆందోళనలు చేపట్టినా ప్రభుత్వం నుంచి ఆశించిన స్పందన లేదని మండిపడ్డారు. సంక్షేమ పథకాల ప్రారంభోత్సవాలు, ప్రచార కార్యక్రమాలపై చూపుతున్న శ్రద్ధ పదవీ విరమణ చేసిన ఉద్యోగుల న్యాయమైన బకాయిల చెల్లింపుపై కూడా చూపాలని హితవు పలికారు. ముఖ్యమంత్రి సిద్దిపేట పర్యటన సందర్భంగా చేపట్టనున్న నల్లజెండాల నిరసన ద్వారా పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారానికి ఒత్తిడి తీసుకురావడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెన్షనరీ బకాయిలను వడ్డీతో సహా చెల్లించి, రిటైర్డ్ ఉద్యోగులకు న్యాయం చేయాలని కోహెడ చంద్రమౌళి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో అసోసియేషన్ నాయకులు పొన్నమల్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

దేవరుప్పుల నూతన ఎంఈఓగా రాజేందర్ బాధ్యతలు స్వీకరణ





జనగాం జిల్లా దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్)నవంబర్ 17: దేవరుప్పుల మండల నూతన మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) గా రాజేందర్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండల ఉపాధ్యాయులు నూతన ఎంఈఓ రాజేందర్ ని ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. ధర్మపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రామాదేవి, ఎంపీపీఎస్ బీఆర్ తండా ఉపాధ్యాయురాలు టి. జ్యోతి, కామారెడ్డి రెడ్డి గూడెం కాంప్లెక్స్ పరిధిలోని 2024 డీఎస్సీ ఉపాధ్యాయులు తదితరులు నూతన ఎంఈఓను పూలదండలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన ఎంఈఓ రాజేందర్ మాట్లాడుతూ. మండలంలో విద్యా ప్రమాణాలను మరింత పెంచేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రతి పాఠశాలలో విద్యార్థుల హాజరు, నాణ్యమైన విద్య, పరిశుభ్రత, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి పెడతా నన్నారు. ఉపాధ్యాయులందరి సహకా రంతో దేవరుప్పుల మండలాన్ని విద్యలో ముందు ంచు తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యాయులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, 2024 డీఎస్సీ ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కూకట్‌పల్లిలో ప్రజా పాలనకు మరో ముందడుగు, 4,092 మందికి కొత్త పెన్షన్లు

నమస్తే హైదరాబాద్, నవంబర్ 17(కూకట్ పల్లి): రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో అర్హులకు సంక్షేమ ఫలాలు, బండి రమేష్ నాయకత్వంలో కూకట్‌పల్లి ప్రజలకు భరోసా. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతోందని, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ, అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలను అందించే దిశగా చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. ఈ క్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలో కొత్తగా 4,092 మంది లబ్ధిదారులు పెన్షన్లకు ఎంపిక కావడం విశేషమని తెలిపారు. మున్సిపల్ సర్కిళ్ల వారీగా ఎంపికైన వారి వివరాలు ఇలా ఉన్నాయి.



- **మున్సిపల్ సర్కిళ్ల వారీగా కొత్త పెన్షన్ల ఎంపిక:**

- కూకట్‌పల్లి సర్కిల్ -- 705 మంది
- మూసాపేట సర్కిల్ -- 2,179 మంది
- ఓల్డ్ బోయిన్‌పల్లి సర్కిల్ -- 1,208 మంది

- **మొత్తం -- 4,092 మంది**

వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు తదితర అర్హులైన నిరుపేద కుటుంబాలకు పెన్షన్ అందించడం ద్వారా వారి జీవనానికి ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ సంక్షేమ లక్ష్యమని పేర్కొన్నారు. అదేవిధంగా అర్హులైన పేద కుటుంబాలకు రేషన్ కార్డుల మంజూరు, కొత్త రేషన్ కార్డుల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేయడం వంటి అంశాలకు కూడా ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా టీపీసీసీ ఉపాధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ మాట్లాడుతూ, తన నాయకత్వంలో నియోజకవర్గ ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా నిరంతరం కృషి చేయడం తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదలకు సంక్షేమ ఫలాలు అందినప్పుడే ప్రజా పాలనకు నిజమైన అర్థం చేకూరుతుందని బండి రమేష్ అన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి, వారి జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంకల్పమని తెలిపారు. ప్రజల సంక్షేమమే ప్రాధాన్యం, అర్హులందరికీ ప్రభుత్వ పథకాలే భరోసా.
ఇదే రేవంత్ రెడ్డి ప్రజా పాలన లక్ష్యం.

రాష్ట్ర గోపా కార్తీక వనభోజనాలకు ప్రముఖ పారిశ్రామికవేత్తలకు ఆహ్వానం



- రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బండి సాయన్న గౌడ్

హైదరాబాద్, నవంబర్ 17 (నమస్తే హైదరాబాద్): గౌడ్ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోపా) ఆధ్వర్యంలో ఈ నెల 29 నవంబర్ 2026, ఆదివారం నిర్వహించనున్న రాష్ట్రస్థాయి కార్తీక వనభోజనాల కార్యక్రమానికి హాజరుకావాలని కోరుతూ ప్రముఖ పారిశ్రామికవేత్తలను గోపా రాష్ట్ర కమిటీ సభ్యులు వ్యక్తిగతంగా కలిసి ఆహ్వానించారు. గోపా మాజీ అధ్యక్షులు, హెలికాప్టర్ల తయారీ సంస్థ అధినేత గౌరవనీయులు శ్రీ పూదరి వెంకటరాజం గౌడ్, ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీ హరినాథ్ గౌడ్, పవర్ టెక్ ట్రాన్స్‌ఫార్మర్స్ తయారీ సంస్థ అధినేత శ్రీ పైడిపల్లి స్వామి గౌడ్‌లను రాష్ట్ర కమిటీ ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిసి కార్యక్రమానికి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా గోపా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బండి సాయన్న గౌడ్ మాట్లాడుతూ, గౌడ్ ఉద్యోగులు, అధికారులు, పారిశ్రామికవేత్తలు, వృత్తి నిపుణులు ఒకే వేదికపై కలుసుకుని పరస్పర పరిచయాలు, ఆలోచనలు, అనుభవాలను పంచుకోవడంతో పాటు సమాజ అభివృద్ధికి సహకారం అందించాలనే లక్ష్యంతో ఈ కార్తీక వనభోజనాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.
గోపా ఐక్యతను మరింత బలోపేతం చేయడంతో పాటు వివిధ రంగాల్లో ఉన్నత స్థాయికి ఎదిగిన ప్రముఖుల మార్గదర్శకత్వం, సహకారం యువతకు మరియు సమాజానికి ఎంతో ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు.
ఈ ఆహ్వాన కార్యక్రమంలో గోపా రాష్ట్ర కోశాధికారి మొగిలి రఘునాథ్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ముద్దగౌని రాంమోహన్ గౌడ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ యల్మకంటి మీరయ్య గౌడ్ పాల్గొన్నారు.

ఎల్లమగుడి నిర్మాణానికి భారీ విరాళం.. రూ.50,116 అందజేత

- ఆధ్యాత్మిక సేవలో మరోసారి ఉదారత చాటుకున్న గడ్డి రేఖ రవి దంపతులు



వేలేరు, నవంబర్ 17, నమస్తే హైదరాబాద్: ఆధ్యాత్మిక కార్యక్రమాలకు, ఆలయాల అభివృద్ధికి అండగా నిలుస్తూ సేవా దృక్పథాన్ని చాటుకుంటున్న షోడశపల్లి గ్రామానికి చెందిన ఎస్-ఎస్ ఫంక్షన్ హాల్ అధినేత గడ్డి రేఖ రవి దంపతులు మరోసారి తమ ఉదార హృదయాన్ని చాటుకున్నారు. హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలం జానికాపురం గ్రామంలో నిర్మించనున్న ఎల్లమగుడి నిర్మాణం కోసం రూ.50,116 ఆర్థిక విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. భక్తి భావంతో పాటు సామాజిక, ఆధ్యాత్మిక సేవ పట్ల తమకున్న నిబద్ధతను ఈ విరాళం ద్వారా చాటుకున్నారు. ఆలయ నిర్మాణం అనేది కేవలం ఒక కట్టడం మాత్రమే కాదని, గ్రామ ప్రజల ఐక్యతకు, భక్తి విశ్వాసాలకు ప్రతీకగా నిలుస్తుందని పలువురు పేర్కొన్నారు. ఇలాంటి పవిత్రమైన కార్యక్రమానికి ముందుకొచ్చి ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమని కమిటీ సభ్యులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. సొంత గ్రామానికే కాకుండా ఇతర గ్రామాల్లో జరిగే ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలకు సైతం తన వంతు సహకారం అందిస్తూ గడ్డి రేఖ రవి దంపతులు మానవతా విలువలకు ఆదర్శంగా నిలుస్తున్నారని పలువురు ప్రశంసించారు. ఎల్లమగుడి నిర్మాణానికి అందించిన ఈ విరాళం పట్ల కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఫ్యాటీ లివర్‌ను తగ్గించేందుకు బెస్ట్ ఛాయిస్ పసుపు- అల్లం- పటిక బెల్లం టీ!



మనం రోజూ తీసుకునే ఆహారం కాలేయ ఆరోగ్యంపై ప్రభావం చూపిస్తుంది. ముఖ్యంగా జంక్ ఫుడ్, స్వీట్లు, నూనె పదార్థాలు ఎక్కువగా తినడం, శారీరక శ్రమ లేకపోవడం వంటి కారణాల వల్ల లివర్‌లో కొవ్వు పేరుకుపోవచ్చు. ఇలా ఫ్యాటీ లివర్ సమస్య వస్తుంది. దీన్ని అదుపులో ఉంచుకోవాలంటే ఆహారపు అలవాట్లలో మార్పులు చేసుకోవాలి. పసుపు, అల్లం వంటి సహజ పదార్థాలతో తయారుచేసే టీని తీసుకోవచ్చు. అలాగే కాలేయ ఆరోగ్యానికి మేలు చేసే కొన్ని ఆహారాలను రోజువారీ డైట్‌లో చేర్చుకోవాలి. మరి ఈ టీని ఎలా తయారు చేసుకోవాలి, ఎలాంటి ఆహారాలు తీసుకోవాలి వంటి విషయాలను తెలుసుకుందాం. నాన్-స్టాప్‌గా పనిచేసే కంప్యూటర్ హార్డ్ డిస్క్‌లో చెత్త చేరితే సిస్టమ్ ఎలా స్లో అవుతుందో, మన శరీరంలో ప్రతిరోజూ పనిచేసే లివర్‌లో కొవ్వు పేరుకుపోతే అదే పరిస్థితి ఏర్పడుతుంది. మనం తీసుకునే ఆహారంలోని పోషకాలను విడదీయడం, శరీరంలోని విష వ్యర్థాలను ఎప్పటికప్పుడు ఫిల్టర్ చేయడానికి, శక్తిని నిల్వ చేయడం వంటి ఎన్నో పనులు లివర్ చేస్తుంది. కానీ, ఉరుకులు పరుగుల ఆధునిక జీవనశైలి, సమయానికి తినకపోవడం, బయట దొరికే జంక్ ఫుడ్స్, ఆయిల్ ఫుడ్స్ అతిగా తింటే.. లివర్‌పై తీవ్రమైన భారం పడుతోంది. ఫలితంగా లివర్ కణాలలో కొవ్వు పేరుకుపోయి ఫ్యాటీ లివర్ సమస్య వస్తుంది. ఒకప్పుడు పెద్దవారిలో మాత్రమే కనిపించే ఈ సమస్య, ఇప్పుడు చిన్న వయసు వారిలోనూ కనిపిస్తుంది. మన వంటగదిలోనే దొరికే అత్యంత శక్తివంతమైన సహజసిద్ధమైన దినుసులతో లివర్‌ను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. లివర్‌ను డిటాక్స్ చేసి, దాని కణాలను పునరుత్పత్తి చేసే ఒక అద్భుతమైన పసుపు-అల్లం- పటికబెల్లం టీ అద్భుతంగా పనిచేస్తుంది. దాన్ని ఎలా తయారు చేసుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.
ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడుతున్న వారికి లివర్‌ను డిటాక్స్ చేయడానికి 'పసుపు-అల్లం-పటికబెల్లం టీ' ఒక అద్భుతమైన న్యాచురల్ మెడిసిన్‌లా పనిచేస్తుంది. పసుపులోని 'కర్కుమిన్' అనే పదార్థం కాలేయంలోని కొవ్వును తగ్గించి, విష వ్యర్థాలను తొలగిస్తుంది. దీనికి యాంటీ ఆక్సిడెంట్, వాపును తగ్గించే లక్షణాలు ఉన్నట్లు చీ్ఖబతీఖ్రీ ఎముశ్రీష్ట్ర =వంముతీఎష్ట్ర పేర్కొంది. ఇవి లివర్ కణాలను ఆక్సిడేటివ్ స్ట్రెస్ నుంచి రక్షిస్తుంది. అల్లంలో జింజరాల్స్ లాంటి న్యాచురల్ కాంపౌండ్స్ ఉంటాయి. దీనికి కూడా యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు ఉంటాయి. అల్లంలోని యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు.. జీర్ణక్రియను పెంచి, లివర్ వాపును తగ్గిస్తాయని రీసెర్చ్‌గేట్ అధ్యయనం పేర్కొంది. పటిక బెల్లం టీకి మంచి రుచిని అందించడమే కాకుండా శరీరానికి చలువ చేస్తుంది. ఈ హెర్బల్ టీని తయారు చేయడం చాలా సులభం. ఒక గ్లాసు నీరు, అర స్పూన్ పసుపు (లేదా పచ్చి పసుపు ముక్క), ఒక చిన్న తురిమిన అల్లం ముక్క, కొద్దిగా పటికబెల్లం పొడి, కొన్ని చుక్కల నిమ్మరసం తీసుకోండి. ఒక పాత్రలో నీరు పోసి, అందులో అల్లం తురుము, పసుపు వేసి 5 నుంచి 7 నిమిషాల పాటు బాగా మరగనివ్వాలి. ఆ తర్వాత ఆ నీటిని వడకట్టి, రుచి కోసం కొద్దిగా పటికబెల్లం పొడి, నిమ్మరసం కలుపుకోవాలి. ఈ టీని ఉదయాన్నే పరగడుపున, సాయంత్రం వేడివేడిగా తాగితే మంచి ఫలితం ఉంటుంది. కేవలం డిటాక్స్ టీ తాగడమే కాకుండా కొన్ని ముఖ్యమైన ఆహార అలవాట్లను మార్చుకుంటే.. లివర్ హెల్తీగా ఉంటుంది. మీ డైట్‌లో వేయించిన పదార్థాలు, జంక్ ఫుడ్, మైదా, ఎక్కువగా చక్కెర ఉన్న ఫుడ్స్‌ను తగ్గించండి. ఇవి లివర్‌లో ఫ్యాట్ పేరుకునేలా చేస్తాయి. ఆల్కహాల్ లివర్‌ను తీవ్రంగా దెబ్బతీస్తుంది. కాబట్టి దానిని పూర్తిగా మానేయడం మంచిది. ఫ్యాటీ లివర్ సమస్య ఉన్నవారు ఆహారంలో కొన్ని మార్పులు చేసుకోవడం చాలా ముఖ్యం. ముఖ్యంగా ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉండే ఆహారాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. పాలకూర, తోటకూర, బ్రోకలీ, క్యారెట్, బీట్‌రూట్ వంటి కూరగాయలను తరచూ తీసుకోవాలి.
ఉసిరి, జామ, యాపిల్, నారింజ వంటి పండ్లు మంచివి. ఓట్స్, రాగులు, జొన్నలు, బ్రౌన్ రైస్ వంటి తృణధాన్యాలను ఆహారంలో చేర్చుకోవాలి. పప్పులు, శనగలు, తక్కువ కొవ్వు పాలు, పెరుగు వంటి వాటి ద్వారా ప్రోటీన్ పొందవచ్చు. అలాగే పసుపు, అల్లం వంటి పదార్థాలను వంటల్లో ఉపయోగించుకోవచ్చు. వీటితోపాటు తగినంత నీరు తాగాలి.
లివర్‌లో పేరుకుపోయిన కొవ్వు కరిగించడానికి, ఫ్యాట్ పేరుకోకుండా నియంత్రించడానికి.. వ్యాయామం కచ్చితంగా చేయాలి. రోజుకు కనీసం 30 నుంచి 40 నిమిషాల పాటు వేగంగా నడవాలి, యోగా, తేలికపాటి వ్యాయామాలు చేస్తే.. శరీరంలోని క్యాలరీలు ఖర్చయి, లివర్ ఫ్యాట్ వేగంగా తగ్గుతుంది. ప్రతిరోజూ తగినంత నీరు తాగితే కాలేయం సహజంగా శుభ్రపడుతుంది. ముఖ్య గమనిక: ఈ కథనంలోని సమాచారం కేవలం అవగాహన కోసం మాత్రమే. కొన్ని అధ్యయనాలు, కొందరు నిపుణులు పేర్కొన్న అంశాల ఆధారంగా తెలియజేశాము. వీటిని పాటించే ముందు నిపుణుల సలహా తీసుకోండి. అలాగే వీటిని పాటించడం, పాటించకపోవడం పూర్తిగా మీ వ్యక్తిగత విషయం. వీటిని ఎంత వరకు విశ్వసించాలనేది కూడా పూర్తిగా మీ వ్యక్తిగత విషయం. సమయం
తెలుగు వీటిని ధృవీకరించడం లేదు.

గ్రిండర్ యాప్‌తో మోసాలకు పాల్పడుతున్న ముఠా అరెస్టు



హైదరాబాద్:డేటింగ్ యాప్ ద్వారా పరిచయాలు! వీడియో కాల్స్ చేస్తూ ఆస్తుల వివరాలు ఆరా! నమ్మకంగా మాట్లాడుతూ యువకులతో డేటింగ్! మద్యంలో మత్తుమందు కలిపి బంగారు ఆభరణాలు చోరీ! అనంతరం ఫోటోలు తీసి బ్లాక్ మెయిలింగ్! ఇదీ స్వలింగ సంపర్కుల పేరిట హైదరాబాద్‌లో సాగిస్తున్న నయాదందా. పక్కా సమాచారంలో ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు వారి నుంచి 36 తులాల బంగారం స్వాధీనం చేసుకున్నారు. దీని గురించి పూర్తి వివరాలు ఈ కథనం ద్వారా తెలుసుకుందాం.పరిచయాలు పెంచుకుని బ్లాక్‌మెయిల్‌ఈజీ మనీకి అలవాటుపడి సరికొత్త దోపిడీకి పాల్పడుతున్న ముఠాగుట్టు రట్టైంది. గ్రిండర్ యాప్ ద్వారా యువకులతో పరిచయాలు పెంచుకొని ఆపై బ్లాక్‌మెయిల్, దోపిడీకి పాల్పడుతున్న ఐదుగిరిని మల్కాజ్‌గిరి పోలీసులు అరెస్ట్ చేశారు. డేటింగ్ యాప్ ద్వారా యువకులకు వలవేస్తూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో భారీగా డబ్బులు కాజేసినట్లు గుర్తించారు. నిందితులంతా కలిసి గ్రిండర్ యాప్‌లో ఆన్‌లైన్ చాటింగ్, వీడియో కాల్స్ ద్వారా బాధితులతో పరిచయం పెంచుకొని మోసాలకి పాల్పడినట్లు గుర్తించారు. బాధితులు ఒంటరిగా ఉంటున్నారా? వారి వద్ద బంగారు ఆభరణాలు, విలువైన వస్తువులు ఉన్నాయా అనే వివరాలని వీడియో కాల్స్‌లో ముందే ఆరా తీసేవారని పోలీసులు తెలిపారు.మద్యంలో మత్తు మందుపోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మోయినాబాద్‌కు చెందిన మహ్మద్ ఆరిఫ్ ప్రధాన నిందితుడు. తేజావత్ సంతోశ్(25), కబానోతు విద్యాసాగర్(21), బానోతు కార్తీక్(18), రెడ్డిగారి దినేశ్ కుమార్ రెడ్డి(32) అలాగే చందుతో కలిసి ఓ ముఠాను ఏర్పాటు చేశాడు. దినేశ్ వృత్తిరిత్యా వైద్యుడు. గతంలో పలు ఆసుపత్రిలో పనిచేశాడు. అయితే దినేశ్‌కు ఒకటే కిడ్నీ ఉండటంతో ఎక్కువ కష్టపడకుండా డబ్బు సంపాదించాలని అనుకున్నాడు. ఆ ఉద్దేశంతోనే ఈ ముఠాతో చేతులు కలిపాడు. ఈ ముఠా నేరం చేసే విధానం కూడా పక్కా ప్రణాళికతో ఉండేది. గ్రిండర్ యాప్‌లో బాధి తుడిని గుర్తించేవారు. బాధితులకు నమ్మకం కుదిరిన తర్వాత, ఇంటికి వచ్చి కలిసి మద్యం సేవించేవారని తెలిపారు. ప్రణాళిక ప్రకారం మద్యంలో మత్తుమందు కలిపి ఇచ్చి బాధితులు స్పృహ కోల్పోయాక ఇంట్లోని బంగారం, విలువైన వస్తువులు దోచుకుని పరారయ్యే వారని మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్ సుమతి వెల్లడించారు.“తేజావత్ సంతోశ్, కబానోతు విద్యాసాగర్, బానోతు కార్తీక్, దినేశ్ కుమార్ వీరంతా ముఠాగా ఏర్పడి గ్రిడ్ అనే గే యాప్ ద్వారా దొంగతనాలకు పాల్పడ్డారు. బాధితులకు మాయమాటలు చెప్పి నమ్మించేవారు. వీడియోకాల్ ద్వారా బాధితుల ఒంటిపై ఉండే బంగారాన్ని గమనించేవారు. అలా బాధితుడి ఇంటికి వెళ్లి మత్తు మందు కలిపిన బీరు ఇచ్చి నగదును తీసుకుని పరారయ్యేవారు. మాకు అందిన ఫిర్యాదుతో నిందితులను అదుపులోకి తీసుకున్నాం. వారి వద్ద ఉన్న సొమ్మును స్వాధీనం చేసుకున్నాం” – సుమతి, మల్కాజ్‌గిరి సీపీనిందితుల నుంచి సొమ్ము స్వాధీనంనిందితులు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో దాదాపు 14 నేరాలకు పాల్పడినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. వ్యక్తిగత , ప్రైవేట్‌ఫోటోలు, వీడియోలని ఎట్టిపరిస్థితుల్లో పరిచితులతో పంచుకోవద్దని వివరించారు. మోసాలకు గురైతే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని తెలిపారు.

నిమ్స్ ఆసుపత్రిలో మరోసారి ఏసీబీ సోదాలు.. టెండర్ల రికార్డుల పరిశీలన




హైదరాబాద్, నవంబర్ 17: నగరంలోని నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్) ఆస్పత్రిలో ఏసీబీ అధికారులు మరోసారి సోదాలు నిర్వహించారు. అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్‌లో రికార్డ్‌లను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. దాదాపు 10 మంది ఏసీబీ అధికారుల బృందం తనిఖీల్లో పాల్గొంది. గత నెల అక్టోబర్‌లో జరిగిన సోదాలకు అనుగుణంగా మరోసారి సోదాలు నిర్వహించినట్లు తెలుస్తోంది. మ్యాన్‌పవర్ రిక్రూట్‌మెంట్, సెక్యూరిటీ, క్యాంటీన్, స్టోర్స్, మెడికల్ షాపు టెండర్ల పత్రాలను పరిశీలించినట్లు సమాచారం. ఏసీబీ అధికారులు అడిగిన డాక్యుమెంట్స్‌ను డాక్టర్లు అందించినట్లు తెలుస్తోంది.ఈ ఏడాదిలో వరుసగా నాలుగోసారి నిమ్స్ ఆస్పత్రిలో ఏసీబీ సోదాలు నిర్వహించింది. గత నెల నిమ్స్‌లో ఏసీబీ, ఫుడ్ సేఫ్టీ, డ్రగ్ కంట్రోల్ అధికారులు సంయుక్తంగా తనిఖీలు చేసిన విషయం తెలిసిందే. క్యాంటీన్, మెడికల్ స్టోర్లు, సర్జికల్ స్టోర్లలో సోదాలు చేశారు. లంచాల వ్యవహారానికి సంబంధించి రికార్డులను పరిశీలించారు. 2014 నుంచి నిమ్స్ హాస్పిటల్లో జరిగిన అక్రమార్కుల దందాపై ఫోకస్ పెట్టిన ఏసీబీ ఈ మేరకు సోదాలు నిర్వహిస్తోంది.లక్ష్మీ భాస్కర్‌కు బెయిల్నిమ్స్‌లో నిధుల అపకతవకలు, ఆదాయానికి మించి ఆస్తుల కేసులో అరెస్ట్ అయిన అడిషనల్ సూపరింటెండెంట్ లక్ష్మీ భాస్కర్‌కు బెయిల్ మంజూరు అయ్యింది. భాస్కర్‌కు షరతులతో కూడిన బెయిల్‌ను ఏసీబీ కోర్టు మంజూరు చేసింది. ప్రతి మంగళవారం పోలీసుల ఎదుట హాజరుకావాలని ఆదేశించింది. రూ.25 వేల నగదు, రెండు పూచీకత్తులు సమర్పించాలని లక్ష్మీ భాస్కర్‌కు ఏసీబీ కోర్టు ఆదేశాలు జారీ చేసింది.

హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు భూముల వేలం.. స్థానికుల అభ్యంతరం



హైదరాబాద్: పేద ప్రజలకు గృహవసతి కల్పించాలనే ఉద్దేశంతో రైతుల నుంచి సేకరించిన భూ ముల్లో.. మిగి లిన భూమ ులను తెలంగాణ హౌసింగ్ బోర్డు వేలం వేస్తో ంది. కాగా.. ప్రజా అవసరాల కోసం కేటాయిం చిన భూ మిని ఎలా వేలం వేస్తారంటూ స్థానికులు, బీఆర్ఎస్, బీజేపీ నేతలు మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలో భూముల వేలాన్ని భారీ పోలీస్ బందో బస్తు మధ్య నిర్వహిస్తున్నారు. కాగా.. ఈ వేలంపాట రాత్రి వరకు కొనసాగనున్నట్లు అధికా రులు వెల్లడించారు. కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డులోని భూములను తెలంగాణ హౌసింగ్ బోర్డు వేలం వేస్తోంది. ఇప్పటికి 12 ఫ్లాట్ల వేలం కాగా.. రాత్రి వరకు వేలంపాట కొనసాగుతుందని అధికారులు తెలిపారు. హైకోర్టు ఆదేశాలతో 15వ ఫేజ్‌లో 2,696 గజాల భూమి మినహాయించి అన్ని భూములను వేలంపాట ద్వారా విక్రయిస్తున్నట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు. కాగా.. హుడా లేఅవుట్ లేకుండానే భూముల విక్రయాలను నిర్వహిస్తున్నారని.. ప్రజా అవసరాల కోసం కేటాయించిన భూములను ఎలా వేలం వేస్తారని బీఆర్ఎస్, బీజేపీ నేతలు మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలో వేలంపాటను భారీ బందోబస్తు మధ్య నిర్వహిస్తున్నారు.

‘హైడ్రా కమిషనర్, మేడ్చల్ కలెక్టర్‌లు కోర్టుకు హాజరయ్యేలా చర్యలు తీసుకోండి’



హైదరాబాద్:అధికారిక విధుల్లో తీరిక లేకుండా పని చేస్తున్నాననే నెపంతో కోర్టు ధిక్కరణ కేసుల్లో వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు కోరడం సరికాదని హైకోర్టు వెల్లడించింది. కోర్టు ధిక్కరణ పిటిషన్‌కు సంబంధించిన అంశాలపై వివరణ ఇవ్వాల్సిన బాధ్యత సంబంధిత అధికారులదేనని స్పష్టం చేసింది. వేర్వేరు కేసుల్లో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్, మేడ్చల్–మల్కాజిగిరి కలెక్టర్ మనుచౌదరిలను వ్యక్తిగతంగా కోర్టు ముందు హాజరుపరిచేందుకు చర్యలు తీసుకోవాలని డీజీపీ, పోలీస్ కమిషనర్లకు హైకోర్టు బుధవారం ఆదేశాలు జారీ చేసింది.అధికారులు వ్యక్తిగతంగా హాజరు కావాలిరంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ గ్రామ సర్వే నెం.626/2ఏఏలో భూమి స్వాధీనానికి సంబంధించి ఈ నెల 11న హైడ్రా కమిషనర్ రంగనాథ్, తహసీల్దార్ అమరలింగం వ్యక్తిగతంగా హాజరు కావాలని హైకోర్టు ఆదేశించింది. అయితే అధికారులు మినహాయింపు కోరడంపై న్యాయమూర్తి అసంతృప్తి వ్యక్తం చేశారు.కోర్టు ఆదేశాలకు విరుద్ధంగా భూమిని స్వాధీనం చేసుకోవడంపై తాజమలుద్దీన్ అలియాస్ మొయినుద్దీన్ దాఖలు చేసిన కోర్టు ధిక్కరణ పిటిషన్‌పై జస్టిస్ సీవీ భాస్కర్ రెడ్డి బుధవారం విచారణ చేపట్టారు. నిషేధిత జాబితా నుంచి భూమిని తొలగించాలంటూ పిటిషనర్ దాఖలు చేసిన దరఖాస్తు పెండింగ్‌లో ఉండగానే భూమిని స్వాధీనం చేసుకోవడంపై అధికారి వ్యక్తిగతంగా హాజరై వివరణ ఇవ్వాలని ఆదేశించినప్పటికీ మినహాయింపు కోరడాన్ని న్యాయమూర్తి తప్పుపట్టారు. మినహాయిం పు ఇవ్వాలని విజ్ఞప్తిఎల్‌నినో తీవ్ర ప్రభావం కారణంగా విచ్చలవిడిగా బోర్లు వేస్తున్నారని, బోర్‌హోల్స్‌ను పరిశీలించి వాటిపై చర్యలు తీసుకోవడంలో నిమగ్నమై ఉన్నందున హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలని హైడ్రా కమిషనర్ విజ్ఞప్తి చేశారు. అయితే రంగనాథ్ దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయమూర్తి తిరస్కరించారు. ఈ నెల 17న కమిషనర్ రంగనాథ్ వ్యక్తిగతంగా హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని డీజీపీని ఆదేశించారు. మల్కాజిగిరి కలెక్టర్‌ను ఆదేశించినాబాచుపల్లి భూములకు సంబంధించి ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయకపోవడంతో 2025లో కోదూరు అర్జునరావు దాఖలు చేసిన ధిక్కార పిటిషన్‌ను జస్టిస్ సీవీ భాస్కర్ రెడ్డి బుధవారం విచారణ చేపట్టారు. తెలంగాణ భూ సంస్కరణల చట్టం కింద పిటిషనర్?కు సంబంధించిన భూమిని స్వాధీనం చేసుకోవడంపై వ్యక్తిగతంగా హాజరై వివరణ ఇవ్వాలని మేడ్చల్ కలెక్టర్‌ను ఆదేశించినా ఆయన హాజరు కాలేదు.కలెక్టర్ ఎన్నికల అధికారిగా, ప్రత్యేక సమగ్ర సవరణ (సర్?) కార్యక్రమంలో తీరిక లేకుండా ఉన్నందున హాజరు కాలేకపోతున్నానని మినహాయింపు కోరడంఅర్జునరావు దాఖలు చేసిన ధిక్కార పిటిషన్‌ను జస్టిస్ సీవీ భాస్కర్ రెడ్డి బుధవారం విచారణ చేపట్టారు. తెలంగాణ భూ సంస్కరణల చట్టం కింద పిటిషనర్?కు సంబంధించిన భూమిని పై న్యాయమూర్తి అసహనం వ్యక్తం చేశారు. అధికారిక విధులతో బిజీగా ఉన్నారన్న కారణం, వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇవ్వడానికి సరిపోదని అన్నారు. ఆయనకు ఇప్పటికే రెండుసార్లు మినహాయింపు ఇచ్చారన్న విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలన్నారు. కలెక్టర్ అభ్యర్థనను తిరస్కరించారు. కోర్టు ధిక్కరణ పిటిషన్‌పై విచారణను ఈ నెల 25కు వాయిదా వేశారు. ఆరోజు కలెక్టర్ హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని మల్కాజిగిరి పోలీస్ కమిషనర్‌ను ఆదేశించారు.

ఓఆర్ఆర్‌పై సైన్ బోర్డులు కనిపించక కిలోమీటర్ల మేర అదనపు ప్రయాణం



హైదరాబాద్ :నగరం చుట్టూ విస్తరించి ఉన్న ఔటర్ రింగ్ రోడ్డుపై కొన్ని ప్రాంతాల్లో వాహనదారులు అయోమయానికి గురవుతున్నారు. అవసరమైన ప్రదేశాలలో సూచిక బోర్డులు లేక అవస్థలు పడుతున్నారు. అవి ఉన్నచోట చెట్ల కొమ్మలు అల్లుకుపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. వారు దిగాల్సిన ప్రదేశానికి 20–30 కిలోమీటర్ల ముందుకెళ్లి, ఆ తర్వాత విషయం గ్రహించి సర్వీస్ రోడ్డు మీదుగా వెనక్కి ప్రయాణిస్తున్నారు. తాము తరచుగా ఇలాంటి సమస్యలను ఎదుర్కొంటున్నామని వాహనదారులు తమ అనుభవాలను సామాజిక మాధ్యమం ఎక్స్‌లో హెచ్ఎండీఏ అధికారులను ట్యాగ్ చేస్తున్నారు.సూచికలు కనిపించకపోవడంతో తికమకహైదరాబాద్? ఔటర్ రింగ్ చుట్టూ 22 ఇంటర్ ఛేంజ్‌లు ఉన్నాయి. సర్వీస్ రోడ్డుపై నుంచి ఔటర్ రింగ్‌లోకి రావాలంటే ఇంటర్‌ఛేంజ్ ద్వారానే రావాలి. ఔటర్ రింగ్ నుంచి కిందకు వెళ్లేటప్పుడూ ఇంటర్‌ఛేంజ్‌ల నుంచే కిందకు దిగాల్సి ఉంటుంది. దీనికోసం వాహనదారులు 5 కిలోమీటర్ల ముందుగానే సూచిక బోర్డులను చూసుకొని, దీనికి అనుగుణంగా అప్రమత్తంగా ఉండాలి. అయితే ఈ బోర్డులు ఒకటి లేదా రెండుచోట్ల మాత్రమే ఉంటున్నాయి. కొన్ని చోట్ల చెట్ల కొమ్మలతో సూచికలు మూసుకుపోతున్నాయి.దారి తప్పిపోయామని గ్రహించి తిరుగు ప్రయాణంఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వాహనదారులకు ఔటర్ రింగ్ గురించి పెద్దగా అవగాహన ఉండదు. దీంతో వారు సైన్ బోర్డులను చూడకుండా ముందుకు వెళుతున్నారు. కొన్నిసార్లు కిలోమీటర్ల మేర ముందుకు వెళ్లి దారి తప్పిపోయామని గ్రహించి వెనక్కి తిరిగి వస్తున్నారు. ఓఆర్ఆర్ నిర్వహణకు ప్రతి సంవత్సరం భారీగా నిధులు వెచ్చిస్తున్నారు. అయితే చెట్లు, కొమ్మలు కత్తిరించకపోవడం, అవసరమైన ప్రాంతాల్లో సూచిక బోర్డులను ఏర్పాటు చేయకపోవడం విమర్శలకు దారితీస్తోంది.ఈ మార్గాల్లో నిత్యం సమస్యలేపటా న్‌చెరు – మేడ్చల్ మధ్య సర్వీస్ రోడ్డుకు లేదా ఎగ్జిట్‌లకు దారితీసే సూచిక బోర్డులను చెట్లు, పొదలు పూర్తిగా కప్పివేస్తున్నాయి.ఘట్‌కేసర్ – పెద్ద అంబర్‌పేట మార్గంలో చెట్ల కొమ్మలు స్పీడ్ లిమిట్ బోర్డులకు అడ్డుగా ఉంటున్నాయి. ఎగ్జిట్? 17, 18ల ముందున్న సైన్? బోర్డులను చెట్ల కొమ్మలు పూర్తిగా కప్పేసి ఉంటున్నాయి.శంషాబాద్ – రాజేంద్రనగర్ మార్గాల్లోని విమానాశ్రయ కారిడార్‌లో సరైన సూచిక బోర్డులు లేకపోవడంతో ఈ మార్గంలో కొత్తగా ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.స్పీడ్? లిమిట్ తెలియకపోవడం తోసరైన సైన్ బోర్డులు లేకపోవడం, స్పీడ్? లిమిట్ తెలియకపోవడంతో ఔటర్ రింగ్ రోడ్డులోకి ప్రవేశించే కొత్త వాహనదారులు గందరగోళానికి గురవుతున్నా రు. కొన్నిసార్లు ముందు పార్క్ చేసిన వాహనాలను ఢీకొంటున్నారు. రాత్రి వేళలో ఇలాంటి సంఘటనలు తరచూ జరుగుతున్నాయి.ఎక్కడికక్కడ భారీ వాహనాలు నిలపడంతోమరోవైపు ఓఆర్ఆర్‌పై భారీ వాహనాలు, ట్రక్కులను నిలిపి ఉంచుతున్నారు. ఈ కారణంగానూ సైన్ బోర్డులు కనిపించడం లేదు. ఇలా ఎక్కడికక్కడ వాహనాలు నిలపడంతో దారి తప్పిపోవడమే కాకుండా కొన్నిసార్లు ప్రమాదాలూ సంభవిస్తున్నాయి. రోడ్డు మెలిక తిరిగే ప్రాంతాల్లో వాహనాలు పార్కు చేసినా, రాత్రి సమయాల్లో వాహనాన్ని నిలిపినా వెనక నుంచి వస్తున్న వాహనాలు సైతం ఢీకొట్టి అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇటీవల ఈ తరహా ఘటనలు అనేకం చోటుచేసుకున్నాయి. ఈ నేపథ్యంలో అధికారులు ఈ సమస్యలను పరిష్కరించాలని వాహనదారులు కోరుతున్నారు.

హైదరాబాద్‌లో కల్తీ మద్యం కలకలం.. ఖరీదైన మద్యం బాటిల్స్‌లో చీప్ లిక్కర్ విక్రయాలు



హైదరాబాద్, నవంబర్ 17: నగరంలో కల్తీ మద్యం కలకలం రేపింది. చీప్ లిక్కర్‌ను మిక్సింగ్ చేసి ఖరీదైన బ్రాండ్ల పేరుతో కల్తీ మద్యాన్ని విక్రయిస్తున్న ముఠా గుట్టును పోలీసులు రట్టుచేశారు. ఈ మేరకు ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు.పోలీసులు కథనం ప్రకారం.. శంషాబాద్‌లోని శాతంరాయి ప్రాంతంలో నివాసముండే అశోక్ అనే వ్యక్తి.. బగ్గ డిస్టిలరీలో ఉద్యోగం చేసేవాడు. కొన్ని రోజుల క్రితం ఉద్యోగం మానేసి.. క్యాబ్ డ్రైవర్‌గా పనికి చేరాడు. అయితే.. సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో.. డిస్టలరీలో పనిచేసిన అనుభవాన్ని ఉపయోగించి.. కల్తీ మద్యం తయారీకి తెరలేపాడు. తన ఇంటి వద్దనే మద్యం తయారు చేసి.. క్యాబ్ నడుపుతూ.. మద్యాన్ని డెలివరీ చేస్తున్నాడు. కాగా.. ఈ దందాను గమనించిన ఎక్సైజ్ కానిస్టేబుల్ ధనుంజయ్ డీటీఎఫ్ అధికారులకు సమాచారం అందించగా.. ఈ వ్యవహారం బయటపడింది.ఎక్సైజ్ అధికారులు అశోక్ ఇంటిలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఖరీదైన మద్యం బాటిల్స్‌లో చీప్ లిక్కర్ నింపుతుండగా.. అశోక్‌ను పట్టుకున్నారు. 560 విలువైన డాన్ టెన్ చీప్ లిక్కర్‌తో.. ఖరీదైన మద్యం బాటిల్స్‌ను నింపుతున్నట్లు వారు గుర్తించారు.స్క్రూప్ దుకాణం నుంచి ఖాళీ ఖరీదైన మద్యం బాటిళ్ల సేకరించి.. వాటిని శుభ్రపరచి.. కల్తీ మద్యాన్ని నింపి విక్రయిస్తున్నట్లుగా ఎక్సైజ్ పోలీసులు గుర్తించారు. నిందితుడి నుంచి 10 ఫుల్ బాటిల్స్ కల్తీ మద్యాన్ని, 30 ఖాళీ మద్యం బాటిల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం.. కల్తీ మద్యాన్ని విక్రయిస్తున్న అశోక్‌తో పాటు.. అతనికి సహకరించిన స్క్రూప్ దుకాణం యజమాని యాకూబ్ పాషాలను అరెస్ట్ చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

రిజిస్ట్రేషన్లలో అక్రమాలపై విజిలెన్స్ ఫోకస్
భూముల డాక్యుమెంట్లను తనిఖీ చేస్తున్న అధికారులు



హైదరాబాద్, నవంబరు 17 : వనస్థలిపురం మునగనూరు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో విజిలెన్స్ అధికారులు (మంగళవారం) ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కార్యాలయంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియపై అధికారులు ఆరా తీశారు. భూముల క్రయవిక్రయాలకు సంబంధించిన డాక్యుమెంట్లను అధికారులు పరిశీలించారు. ప్రభుత్వ రికార్డులు, రిజిస్ట్రేషన్ పత్రాలను తనిఖీ చేశారు.ఈ కార్యాలయంలో జరుగుతున్న రిజిస్ట్రేషన్లపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. అధికారులు పరిశీలిస్తున్నారు. ఈ సోదాల్లో ఏయే అంశాలు వెలుగులోకి వచ్చాయనే విషయంపై ఉత్కంఠ నెలకొంది. విజిలెన్స్ అధికారుల తనిఖీలకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

అర్ధరాత్రి ప్రభుత్వ ఆసుపత్రి కూల్చివేత – స్థానికుల రాకతో పారిపోయిన జేసీబీ డ్రైవర్



హైదరాబాద్:హైదరాబాద్‌లో నిత్యం రద్దీగా ఉండే హైటెక్ సిటీ ప్రధాన రోడ్డు పక్కనే ఉన్న ప్రభుత్వ పశువుల ఆసుపత్రి భవనాన్ని అర్ధరాత్రి వేళ కూల్చివేయడం స్థానికంగా కలకలం రేపింది. ఇదేదో ప్రైవేటు వ్యక్తులు చేసిన పని అనుకుంటే పొరపాటు. స్వయంగా మున్సిపల్ అధికారులే కూల్చివేతలు చేపట్టారు. ప్రభుత్వ శాఖకు చెందిన భవనాన్ని సదరు శాఖకు ఎటువంటి సమాచారం, నోటీసులు ఇవ్వకుండానే నేలమట్టం చేశారు. ఇందతా ప్రభుత్వ ఆసుపత్రి వెనక ఉన్న ఓ బడా వాణిజ్య సముదాయానికి మేలు చేసేందుకు అధికారులు చేస్తున్న వ్యవహారంగా తెలుస్తోంది.ఇది ప్రభుత్వ ఆసుపత్రి పరిస్థితిమాదాపూర్? పోలీస్ స్టేషన్? నుంచి సైబర్? టవర్స్?కు వెళ్లే ప్రధాన రోడ్డు పక్కనే పశువుల ఆసుపత్రి భవనం ఉంది. సర్వే నంబర్? 87లో దాదాపు 500 గజాల్లో పశు సంవర్ధక శాఖ నిర్మించిన నాలుగు గదుల్లో ఆసుపత్రి కొనసాగుతుంది. వర్షాకాలంలో కురుస్తుండటంతో రోడ్డు వైపు ఉన్న రెండు గదులను ఖాళీ చేసి, వెనక వైపు ఉన్న గదిలోకి పశువుల ఆసుపత్రిని మార్చారు. చాలా కాలంగా సదరు గదులు ఖాళీగా ఉండటంతో, 6 ఏళ్ల క్రితం ప్రభుత్వం వాటిని విజయ డెయిరీకి కేటాయించింది. ఆ రూములకు మరమ్మతులు చేయించిన విజయ డెయిరీ సంస్థ అందులో పాల విక్రయ కేంద్రం నిర్వహిస్తున్నారు.”ఆసుపత్రి భవనం కూల్చివేత విషయమై మాకు సమాచారం, నోటీసులు ఇవ్వలేదు. సీఎంసీ అధికారులే కూల్చి వేశారని తెలిసింది. ఆసుపత్రి భవనం ఫుట్?పాత్? మీదకు వచ్చిందని చెబుతున్నారు. ఏళ్లుగా లేని సమస్య ఇప్పుడెందుకు వచ్చిందనే విషయంలో సమాధానం లేదు” – శ్రీలతారెడ్డి, మాదాపూర్ పశువుల ఆసుపత్రి వైద్యురాలు అర్ధరాత్రి జేసీబీతో గదుల కూల్చివేతవారం క్రితం భవనం కూల్చివేస్తున్నామని, రెండు రోజుల్లో ఖాళీ చేయాలని సీఎంసీ అధికారులు మౌఖిక ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 10న మున్సిపల్ అధికారులు మళ్లీ వచ్చి ఖాళీ చేయించారు. ముందు భాగాన్ని మాత్రమే మేం కూల్చివేశాం. పక్కన గదిని ఎవరూ కూల్చివేశారో తెలియదు. అర్ధరాత్రి పూట కూల్చివేతలకు మా సిబ్బంది వెళ్లలేదు. ఆసుపత్రి వెనుక ఉన్న భవనం కోసం కూల్చివేతలు చేశారన్న ఆరోపణల్లో నిజం లేదు”

కేజీబీవీలో 40 మంది విద్యార్థులకు అస్వస్థత.. ఘటనపై మంత్రి సత్యకుమార్ ఆరా



అమరావతి, నవంబర్ 17: అనంతపురం జిల్లా గుమ్మగట్ట కేజీబీవీలో 40 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనపై వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆరా తీశారు. ఈ ఘటనపై ప్రజారోగ్య సంచాలకుడు ఆర్. వెంకటరమణ, జిల్లా అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. గత రాత్రి భోజనంలో సాంబారు తిన్న తర్వాత సుమారు 40 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైనట్లు మంత్రికి అధికారులు వివరించారు. నలుగురు విద్యార్థులను గుమ్మగట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి చికిత్స అందజేశామన్నారు. మిగిలిన విద్యార్థులకు వసతి గృహంలోనే అవసరమైన వైద్య సేవలు, లక్షణాలను బట్టి చికిత్స అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, పరిస్థితి అదుపులోనే ఉందని మంత్రికి అధికారులు వివరించారు. పాఠశాలలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించాలని. విద్యార్థులందరి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ, అప్రమత్తంగా ఉండాలని అధికారులకు మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

17 ఏళ్లకే సేవా పథంలో అడుగులు - మైత్రేయి జిచ్కర్ స్ఫూర్తిదాయక ప్రయాణం!

అమరావతి: తండ్రి ఆశయాల సాధన కోసం 17 ఏళ్ల వయసులోనే సామాజిక సేవా కార్యక్రమాల వైపు మైత్రేయి జిచ్కర్ అడుగులేశారు. మహారాష్ట్రలోని నాగ్‌పుర్‌కు చెందిన ఈ సోషల్ ఆంత్రప్రెన్యూర్, విద్యా సామాజికవేత్త, జీరో గ్రావిటీ అనే సంస్థ నెలకొల్పి సమాజ సేవలో యువతను భాగస్వాములను చేస్తున్నారు. నిర్లక్ష్యానికి గురైన ప్రభుత్వ బడుల రూపురేఖలను "ది హ్యాపీ స్కూల్ ప్రాజెక్టు" పేరిట మారుస్తూ వేల మంది నిరుపేద విద్యార్థుల జీవితాల్లో విద్యా వెలుగులు నింపుతున్నారు. "మనమంతా ఒకరికొకరం తోడుగా ఉండాలి" అనే నినాదంతో సమాజంలోని అట్టడుగువర్గాల మెరుగైన విద్య, ఆరోగ్య సంరక్షణ కోసం కృషి చేస్తున్నారు. ఏ దిక్కూ లేని నిరాశ్రయుల కోసం షెల్టర్ హోమ్స్ నడిపిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి మైత్రేయి జిచ్కర్ విశేష కృషి చేస్తున్నారు.మైత్రేయి తండ్రి శ్రీకాంత్ జిచ్కర్ తొలుత ఐపీఎస్ అధికారిగా, తర్వాత ఐఏఎస్ అధికారిగా పనిచేశారు. ఉద్యోగానికి రాజీనామా చేసి రాజకీయాల్లోకి వచ్చారు.



చిన్నతనం నుంచే క్షేత్రస్థాయి పరిస్థితులను దగ్గర నుంచి చూస్తూ పెరిగిన మైత్రేయికి సేవాభావం అలవడింది. ఆమెకు 14 ఏళ్ల వయసున్నప్పుడు తండ్రి రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఆ ఘటన ఆమె జీవితాన్ని మలుపు తిప్పింది. సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా తండ్రి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించుకున్న మైత్రేయి సమాజసేవలో యువతను భాగస్వాములను చేశారు. వారిలో సామాజిక బాధ్యత పెంపొందించటమే లక్ష్యంగా 'జీరో గ్రావిటీ' సంస్థను స్థాపించారు. తర్వాత ఆమె సేవలను విద్య, బాలల సంక్షేమం, సామాజిక అభివృద్ధి కార్యక్రమాలకు విస్తరించారు.జీరో గ్రావిటీ సంస్థకు చీఫ్ హ్యాపీనెస్ ఆఫీసర్‌గా మైత్రేయి వ్యవహరిస్తున్నారు. సహానుభూతి, కలిసి పనిచేయడం వల్ల కలిగే సానుకూల ప్రభావాన్ని చాటిచెప్పే వాలంటరీ వ్యవస్థను ప్రోత్సహిస్తున్నారు. 2008లో కేవలం కొద్ది మందితో ప్రారంభమైన జీరో గ్రావిటీ సంస్థతో ఇప్పుడు 3 వేల మందికి పైగా యువ వాలంటీర్లు అనుసంధానమై ఉన్నారు. విద్య, సుస్థిరత, ఆరోగ్యం, అణగారిన వర్గాల సంక్షేమం కోసం పనిచేస్తున్నారు. అంతేకాక మైత్రేయి తన తండ్రి పేరిట నెలకొల్పిన డాక్టర్ శ్రీకాంత్ జిచ్కర్ ఫౌండేషన్ ద్వారా విద్యా, వైద్య సేవలు అందిస్తున్నారు. సందీపని స్కూల్ ట్రస్టీగా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ విధానం (ఐఎవీ) ద్వారా విద్యార్థి కౌన్సిల్ ఎన్నికల నిర్వహణ వంటి వినూత్న ప్రయోగాలు చేస్తున్నారు.బడుల రూపురేఖలు మార్చేసినిరాదరణకు, నిర్లక్ష్యానికి గురైన ప్రభుత్వ బడులను బాగు చేయటం కోసం మైత్రేయి 'ది హ్యాపీ స్కూల్' ప్రాజెక్టు మొదలుపెట్టారు. బడిగోడలు, పిల్లర్లకు అందమైన రంగులేసి వాటిపై ఎక్కాలు, అక్షరాలు, పజిల్స్ వంటివి గీయించారు. పిల్లల్ని బడి వైపు ఆకర్షించేలా, ఆడుకుంటూనే పాఠాలు నేర్చుకునేలా పాఠశాలలను తీర్చిదిద్దారు. తరగతి గదుల్లోకి గాలి, వెలుతురు బాగా వచ్చేలా మార్పులు చేశారు. పిల్లలకు కుర్చీలు, బల్లలు, డిజిటల్ క్లాస్‌రూమ్‌లు, గ్రంథాలయం, స్వచ్ఛమైన తాగునీరు, మరుగుదొడ్ల వసతి కల్పించారు. బడి ఆవరణలో మొక్కలు నాటించారు. వాన నీటిని ఒడిసిపట్టేలా ఏర్పాట్లు చేసి, సౌర విద్యుత్తు సదుపాయం కల్పించారు. అవార్డ్ (2020, 2022ల్లో), బీయింగ్ హ్యూమన్ క్లాతింగ్– రియల్ హీరోస్ క్యాంపెయిన్ వంటి పలు పురస్కారాలు అందుకున్నారు.

టీడీపీ, వైఎస్సార్సీపీ వర్గీయుల మధ్య ఘర్షణ - టీడీపీ శ్రేణులకు గాయాలు

నరసరావుపేట : నరసరావుపేట మండలంలోని పలు గ్రామాల్లో జరిగిన గ్రామ పంచాయతీల నామినేషన్ స్వీకరణ కార్యక్రమంలో టీడీపీ, వైఎస్సార్సీపీ వర్గీయుల మధ్య తీవ్ర ఘర్షణలు చోటు చేసుకున్నాయి. ఈనేపథ్యంలో పలువురు టీడీపీ శ్రేణులకు తీవ్రగాయాలయ్యాయి. కొండకావూరు, పమిడిమర్రు, చింతలపాలెం, గురవాయపాలెం గ్రామాలకు సంబంధించి కోటప్పకొండలోని కొండకావూరు సచివాలయంలో అధికారులు నామినేషన్ల స్వీకరణ కేంద్రం ఏర్పాటు చేశారు.కర్రలతో దాడులు : మధ్యాహ్నం 12 గంటల సమయంలో కొండకావూరు గ్రామ సర్పంచిగా నామినేషన్ వేసేందుకు వచ్చిన వైఎస్సార్సీపీకి చెందిన అభ్యర్థి, వార్డు సభ్యులు కేంద్రానికి వచ్చారు. అదే సమయంలో టీడీపీ వర్గీయులు అక్కడే ఉన్నారు. ఈక్రమంలో తాము ముందు వెళ్లాలంటే తామంటూ



ఇరుపార్టీల సభ్యులు వాగ్వాదానికి దిగిన నేపథ్యంలో ఈ ఘర్షణ చోటు చేసుకొని ఒకరిపై ఒకరు కర్రలతో దాడులు చేసుకునే వరకు వెళ్లింది. వివాదంలో టీడీపీ వర్గీయులకు చెందిన కారును వైఎస్సార్సీపీ వర్గీయులు ధ్వంసం చేశారు. సమాచారం అందుకున్న గ్రామీణ పోలీసులు ఘటనస్థలానికి చేరుకుని ఇరువర్గాలను చెదరగొట్టి ఒక్కొక్కరితో నామినేషన్లు దాఖలు చేయించారు.టీడీపీ వర్గీయులతో వా గ్వాదం : చిన్నతురకపాలెంలో వైఎస్సార్సీపీ వర్గీయులు నామినేషన్ వేసేందుకు కేంద్రానికి వచ్చారు. ఈక్రమంలో టీడీపీ వర్గీయులతో వాగ్వాదం జరిగింది. ఘటనలో టీడీపీ నాయకుడికి తీవ్రగాయాల య్యాయి. అలాగే పెట్లూరివారిపాలెం నుంచి వైఎస్సార్సీపీ మద్దతుదారులు కాకాని గ్రామంలో కేంద్రానికి చేరుకోగా టీడీపీ వర్గీయులు అడ్డుకున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని అందరినీ పంపించారు.టీడీపీ శ్రేణులకు తీవ్రంగా గాయ్యాలు : అనంతరం అభ్యర్థితో పాటు మద్దతుదారులను పంపి నామినేషన్లు దాఖలు చేయించారు.అరవింద బాబు పరామర్శించి ధైర్యం చెప్పారు. వారికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని అరవింద బాబు హామీ ఇచ్చారు.

నిర్మలా సీతారామన్‌తో సీఎం చంద్రబాబు భేటీ.. చర్చించిన అంశాలివే..

ఢిల్లీ, నవంబర్ 17: కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భేటీ అయ్యారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న చంద్రబాబు.. కేంద్ర మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాయలసీమ హార్టికల్చర్ హబ్ ప్రాజెక్టుతో పాటు రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు.భేటీ సందర్భంగా రాయలసీమ హార్టికల్చర్ హబ్‌కు సంబంధించి ఇప్పటికే సిద్ధం చేసిన ప్రతిపాదనలను అమలు చేసే అంశాన్ని



నిర్మలా సీతారామన్ దృష్టికి సీఎం చంద్రబాబు తీసుకెళ్లారు. ఏపీలో వరుస తుపానులు, ఎల్‌నినో పరిస్థితుల వల్ల జరిగిన నష్టం గురించి కేంద్ర మంత్రి వద్ద ప్రస్తావించారు. అలాగే, ఎల్‌నినో కారణంగా తలెత్తిన సమస్యలనూ వివరించారు. మరోవైపు, అర్నబ్, మురసు తుపాన్ల నష్టానికి సంబంధించిన వివరాలను ఏపీ ప్రభుత్వం ఇప్పటికే కేంద్రానికి పంపినట్లు ఆయన తెలిపారు.ఈ నేపథ్యంలో నష్టపోయిన ఏపీకి ఆర్థికసాయం చేయాలని నిర్మలా సీతారామన్‌ను సీఎం చంద్రబాబు కోరారు. ఈ భేటీ అనంతరం సాయంత్రం ఢిల్లీలో ఓ శుభకార్యానికి ముఖ్యమంత్రి వెళ్లనున్నారు. ప్రముఖ న్యాయవాది సిద్ధార్థ్ లూత్రా ఇంట్లో జరిగే శుభకార్యానికి ఆయన హాజరుకానున్నారు. ఆ తర్వాత ఈరోజు రాత్రికి అమరావతికి తిరుగు ప్రయాణం కానున్నారు.


పూర్తిగా కోలుకున్న రాప్తాడు నిందితుడు.. బుధవారం డిశ్చార్జ్ చేయనున్న వైద్యులు



కర్నూలు, నవంబర్ 17: కోర్టు ఆదేశాల ప్రకారం.. రాప్తాడు కేసు నిందితుడు హేమంత్‌కు నాలుగు రోజులుగా మెరుగైన వైద్యాన్ని అందిస్తున్నామని.. ప్రస్తుతం అతడి ఆరోగ్యం మెరుగ్గా ఉందని కర్నూలు జీజీహెచ్ సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ మేరకు నిందితుడిని బుధవారం ఉదయం డిశ్చార్జ్ చేయనున్నట్లు వెల్లడించారు.నిందితుడు హేమంత్‌కు మెరుగైన వైద్యాన్ని అందించామని.. ప్రస్తుతం అతడి ఆరోగ్య పరిస్థితి మెరుగ్గా ఉందని కర్నూలు జీజీహెచ్ సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు తెలిపారు. ?కార్డియాలజీ, జనరల్ సర్జరీ, ఆర్థో వైద్యుల పర్యవేక్షణలో నిందితుడికి చికిత్స అందించామన్నారు. నిందితుడి బీపీ, పల్స్, ఈసీజీ రిపోర్టులు నార్మల్‌గా ఉన్నాయని వెల్లడించారు. నిందితుడు హేమంత్ పూర్తిగా కోలుకున్న నేపథ్యంలో.. బుధవారం ఉదయం అతడిని డిశ్చార్జ్ చేయనున్నట్లు డా. వెంకటేశ్వర్లు తెలిపారు. కాగా.. పోలీసులు.. వైద్యుల నివేదికను జడ్జికి సమర్పించిన అనంతరం.. నిందితుడిని అనంతపురానికి తరలించనున్నారు.

అక్వాన్ తుపానుపై సీఎం టెలీకాన్ఫరెన్స్ - అధికారులకు కీలక ఆదేశాలు

అమరావతి: అక్వాన్ తుపాను ముప్పు పొంచి ఉండటంతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. తీరప్రాంత జిల్లాల్లో తక్షణమే ముందస్తు చర్యలు చేపట్టింది. ఈ తుపాను గమనంపై ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు టెలీకాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో సమీక్షించారు. తుపాను కదలికలు, తీవ్రతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం వాయుగుండం గంటకు 3 కిలోమీటర్ల వేగంతో కదులుతోందని అధికారులు సీఎంకు వివరించారు. చెన్నైకి 610 కిలోమీటర్లు, మచిలీపట్నానికి 660, విశాఖపట్నానికి 670 కిలోమీటర్ల దూరంలో తుఫాన్ కేంద్రీకృతమై ఉందన్నారు. దీని తీవ్రతపై సాయంత్రానికి పూర్తి స్పష్టత వస్తుందని తెలిపారు. సాయంత్రానికి ఇది తీవ్ర తుపానుగా మారే ప్రమాదం ఉందని ఆర్టీజీఎస్ అధికారులు వెల్లడించారు.ఇటీవల కాలంలో రాష్ట్రాన్ని మూడో తుపాను తాకుతోందని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. విపత్తులు వచ్చాయని భయపడాల్సిన అవసరం లేదన్నారు. వాటి ప్రభావం ప్రజలపై పడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తుపాను ప్రభావిత ప్రాంతాల ప్రజలకు ఎప్పటికప్పుడు వాతావరణ హెచ్చరికలు పంపాలన్నారు. స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సిబ్బంది ద్వారా ప్రజలకు నేరుగా సమాచారం అందించాలని సూచించారు.



మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎంతటి విపత్తు సంభవించినా ఆదుకోవడానికి ప్రభుత్వం ఉందనే భరోసా ప్రజల్లో కల్పించాలని స్పష్టం చేశారు. ఈదురుగాలులకు చెట్లు కూలినా, విద్యుత్ స్తంభాలు నేలకొరిగినా వెంటనే తొలగించాలన్నారు. తక్షణమే పునరుద్ధరణ పనులు చేపట్టాలని ఆదేశించారు. రియల్ టైమ్‌లో అంచనాలు వేస్తూ రెస్క్యూ ఆపరేషన్, పునరావాస కార్యక్రమాలు చేపట్టాలన్నారు. భారీ వర్షాల కారణంగా చెరువులు, కాల్వలకు గండ్లు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.కలెక్టర్లు, ఎస్పీలు హై అలర్ట్ : తుపాను ముప్పు పొంచి ఉన్నందున కలెక్టర్లు, ఎస్పీలు అలర్ట్‌గా ఉండాలని హోంమంత్రి అనిత స్పష్టం చేశారు. విపత్తుల నిర్వహణ సంస్థ, ఆర్టీజీఎస్ అధికారులతో ఆమె ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. గురు, శుక్రవారాల్లో కోస్తాంధ్ర జిల్లాల్లో బలమైన ఈదురుగాలులు వీస్తాయని ఆమె తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉందన్నారు. అక్వాన్ తుపాను శుక్రవారం మధ్యాహ్నం నెల్లూరు-తుని మధ్య తీరం దాటే సూచనలున్నాయని వివరించారు. ఎల్లుండి ఉదయానికి ఇది అతి తీవ్ర తుపానుగా బలపడే అవకాశం ఉందని పేర్కొన్నారు.ఇప్పటికే సమిష్టి కృషితో రెండు తుపాన్లను సమర్థవంతంగా ఎదుర్కొన్నామని మంత్రి అనిత చెప్పారు. ఈసారి కూడా పక్కా సన్నద్ధతతో ఉండాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ప్రభుత్వం తరఫున పూర్తి భరోసా కల్పించాలన్నారు. రానున్న నాలుగు రోజులు ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని హోంమంత్రి కోరారు. రైతులు వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కోతకు వచ్చిన పంటలను కాపాడుకునేలా రైతులకు అధికారుల ద్వారా ముందస్తు సూచనలు ఇవ్వాలని ఆదేశించారు.

కేజీబీవీ విద్యార్థినులకు అస్వస్థత - 40 మందికి కడుపునొప్పి, వాంతులు

అనంతపురం జిల్లా: గుమ్మగట్ట కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. తెల్లవారుజామున సుమారు 40 మంది విద్యార్థినులకు కడుపునొప్పి, వాంతులు, విరేచనాలు కావడంతో ఆందోళన నెలకొంది. గుమ్మగట్ట కేజీబీవీలో 6వ తరగతి నుంచి ఇంటర్ వరకు మొత్తం 279 మంది విద్యార్థినులు ఉండగా, ఈరోజు 263 మంది హాజరయ్యారు. తెల్లవారుజామున 5 గంటల సమయంలో సుమారు 40 మంది విద్యార్థినులు కడుపునొప్పి, వాంతులతో అస్వస్థతకు గురయ్యారు.సమాచారం అందిన వెంటనే గుమ్మగట్ట పీహెచ్?సీ నుంచి వైద్య బృందం పాఠశాలకు చేరుకుని చికిత్స అందించారు. అస్వస్థతకు గురైన వారిలో కొంతమంది విద్యార్థినులను మెరుగైన చికిత్స కోసం గుమ్మగట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. మిగిలిన విద్యార్థినులకు పాఠశాల ప్రాంగణంలోనే చికిత్స అందిస్తూ ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ప్రస్తుతానికి ఎవరికీ తీవ్రమైన ఆరోగ్య సమస్యలు లేవని వైద్యులు



తెలిపారు.ఈ ఘటనకు గల కారణాలపై జిల్లా విద్యాశాఖ అధికారి విచారణకు ఆదేశించారు. ఆహార పదార్థాల తయారీ, నాణ్యత, నిల్వ, వడ్డింపు తదితర అంశాలపై విచారణ చేపట్టారు. జోసీడీవో, ఎంఈవో, ఏపీసీలు పాఠశాలకు చేరుకుని పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. డీఎండహెచ్?వో కూడా వైద్యులతో మాట్లాడి పరిస్థితిపై ఆరా తీశారు. విచారణలో బాధ్యులుగా తేలిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని విద్యాశాఖ తెలిపింది. విద్యార్థినుల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నట్లు అధికారులు తెలిపారు.విద్యార్థినులను పరామర్శించిన ఎమ్మెల్యే : విషయం తెలుసుకున్న అనంతపురం జిల్లా రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు కేజీబీవీని, గుమ్మగట్ట ప్రభుత్వ వైద్యశాలను సందర్శించారు. ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న బాధిత విద్యార్థినులను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీశారు. విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే వైద్యులను ఆదేశించారు. ఆహార కలుషితంపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరుపుతుందని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతో నమ్మకంతో కేజీబీవీలో చదివిస్తున్నారని కానీ ఇలా జరగడం చాలా బాధాకరమని అన్నారు. విద్యార్థులకు ఎలాంటి ప్రాణాపాయం లేదని వారి ఆరోగ్య పరిస్థితులపై చర్యలు తీసుకున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై నిరంతరం పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలని అధికారులకు మంత్రి సత్యకుమార్ ఆదేశాలు జారీ చేశారు.

ఏపీలో పెరిగిన స్వర్ణ గ్రామ, వార్డు సచివాలయ కో-ఆర్డినేటర్ల జీతాలు.. ఎవరికి ఎంతంటే?

అమరావతి: ఏపీ ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థలోని కాంట్రాక్టు ఉద్యోగులకు శుభవార్త చెప్పింది. స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు విభాగాల్లో పనిచేస్తున్న కో-ఆర్డినేటర్ల వేతనాలను 23 శాతం పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. తాజా పెంపుతో జిల్లా కో-ఆర్డినేటర్ల (డీసీ) వేతనం ప్రస్తుతం ఉన్న రూ. 36,000 నుంచి రూ. 44,280కి పెరగనుంది. అదేవిధంగా, అసిస్టెంట్ జిల్లా కో-ఆర్డినేటర్లు (ఏడీసీ), టౌన్ కో-ఆర్డినేటర్ల (టీసీ) జీతం రూ. 27,000 నుంచి రూ. 33,210కి చేరనుంది. ప్రభుత్వ పథకాల అమలు, ప్రజా సేవల పర్యవేక్షణ, ఫిర్యాదుల పరిష్కారం వంటి కీలక బాధ్యతలను ఈ కో-ఆర్డినేటర్లు నిర్వర్తిస్తున్నారు. 2020లో కాంట్రాక్టు పద్ధతిలో విధుల్లో చేరిన వీరికి ఇప్పటివరకు వేతన సవరణ జరగలేదు. చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న వీరి విజ్ఞప్తిపై ప్రభుత్వం తాజాగా సానుకూలంగా స్పందించి జీతాలు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయంతో కో-ఆర్డినేటర్లకు ఆర్థికంగా ఊరట లభించనుంది.

Printed Published and Owned by Godishala Somaiah Published from H.No 15-76 (V&M)Medipally,(Dist) Medchal Malkajgiri - 500098. Printed at Sree Sesha Sai Enterprises,Plot no 19, IDA Balanagar, Hyderabad Editor: Godishala Somaiah,email: nhnews24@gmail.com ,ph : 9912580066 RNI APTEL/2012/45237